# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 9 - ఆగస్టు - 2026 : పేజీలు 12


## గ్రామీణ తపాలా ఉద్యోగులకు నెలవారి పెన్షన్లు మంజూరు చేయండి

### కేంద్ర మంత్రిని కోరిన ఎంపి అంబిక లక్ష్మీనారాయణ



**అనంతపురం ఆగస్టు 8 మనంన్యూస్ :** భారతదేశ వ్యాప్తంగా రెండు లక్షల 70 వేల మంది గ్రామీణ ప్రాంతాలలో తపాలా ఉద్యోగులుగా పనిచేస్తున్నారని.వీరికి పదవీ విరమణ తర్వాతకనీసంనెలవారి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అనంతపురం పార్లమెంటుసభ్యుడు అంబికా లక్ష్మీ నారాయణ శుక్రవారం న్యూఢిల్లీ పార్లమెంట్ భవన్ లో కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ని కలిసి విజ్ఞప్తి చేశాడు.గ్రామీణ ప్రాంతాలలో పోస్టల్ సేవలు, బ్యాంకింగ్ సేవలు ఇండియా

మిగతా 2లో

## డీయస్సీ సక్రమమేనని లోకేష్ నిరూపించుకోవాలి

- లేదంటే మంత్రిపదవికి రాజీనామా చేయాలి
- జీవోలన్నీ బూటకమే
- నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారు
- పురం వైసీపీ ఇన్చార్జ్ దీపికమ్మ




**చిలమత్తూరు, ఆగస్ట్ 08, మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహించిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అవకతవకలు జరగలేదని, అంతా సక్రమమేనని నిరూపించుకోవాల్సిన బాధ్యత మంత్రి నారా లోకేష్ పై ఉందని హిందూపురం వైయ్యస్సార్ సీపీ ఇన్చార్జ్ దీపికమ్మ డిమాండ్ చేశారు. డీయస్సీ 2025 అక్రమాలపై సిబిఐతో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గంలో వైయ్యస్సార్ సీపీ చేపట్టిన నిరాహార దీక్ష శనివారం మూడో రోజుకు చేరింది. చిలమత్తూరు మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో దీపికమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం నిర్వహించింది మెగా డీయస్సీ కాదు.. దగా డీయస్సీ అంటూ దుమ్మెత్తి పోశారు. నియామకాల్లో

మిగతా 2లో




### ఆటో ప్రయాణికుల భద్రతకు

# డిజిటల్ రక్షణ కవచం...




- ✦ క్యూఆర్ కోడ్‌తో డ్రైవర్, వాహన వివరాలు తెలుసుకునే అవకాశం
- ✦ ఆటో డ్రైవర్లకు చెడ్డపేరు రాకుండా.. వృత్తికి గౌరవం పెంచడమే లక్ష్యం: మంత్రి సత్యకుమార్

**ధర్మవరం, ఆగస్టు 8, మనం న్యూస్ :** ఆటో ప్రయాణికుల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం అభినందనీయమని రాష్ట్రవైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఆటో రిక్షాల డిజిటల్ రిజిస్ట్రేషన్, క్యూఆర్ కోడ్ ఆధారిత భద్రతా విధానాన్ని శనివారం ధర్మవరంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకరిద్దరి తప్పిదాల కారణంగా రాష్ట్రంలోని దాదాపు మూడు లక్షల మంది ఆటో డ్రైవర్లకు చెడ్డపేరు రాకూడదన్నారు. ఆటోల్లో డ్రైవర్, యజమానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డుతో పాటు రెండు క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు గూగుల్ లెన్స్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే డ్రైవర్, యజమాని వివరాలను తెలుసుకోవచ్చన్నారు. అవసరమైతే వాటిని ప్రింట్ తీసుకోవడం, కుటుంబ సభ్యులు, స్నేహితులకు వాట్సప్ ద్వారా షేర్ చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో వాహనం ఉన్న ప్రాంతాన్ని పోలీసు కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసే ట్రాక్ లోకేషన్ సదుపాయం ఉంటుందన్నారు. డ్రైవర్ సేవలపై ప్రయాణికులు రేటింగ్ ఇవ్వడంతో పాటు ఆటోలో వస్తువులు మరిచిపోయినా, ప్రయాణంలో ఇబ్బంది ఎదురైనా క్యూఆర్ కోడ్ ద్వారా పోలీసులకు

మిగతా 2లో



## ప్రతి ఇంటికీ సంక్షేమం.. ప్రతి ఊరికి అభివృద్ధి



**రాయదుర్గం ఆగష్టు 8 మనంన్యూస్:** ప్రతిఇంటికీ ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం అందుతోందని, అభివృద్ధి కార్యక్రమాలు కూడా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అందుకే ఏ ఇంటికి వెళ్లిన కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో సంతృప్తి, ఆనందం కనిపిస్తోందన్నారు. రాయదుర్గం పట్టణంలో శనివారం 15వ వార్డులో నిర్వహించిన 'ఇం టింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఇంటింటికీ తెలుగుదేశం' ద్వారా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడంతో పాటు.. వారి సమస్యలను నేరుగా తెలుసుకోగలుగుతున్నామని వెల్లడించారు. ప్రభుత్వం నుంచి వారు ఏమి ఆశిస్తున్నారో తెలుసు కుని భవిష్యత్ కార్యాచరణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ప్రజలు నిండు మనసుతో విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా.. ప్రతి పక్షంలో ఉన్నా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, వారి సమస్యలపై స్పందిస్తూ, ప్రజలతో మమేకమై పనిచేసే వ్యవస్థ అని అన్నారు. చంద్రబాబునాయకత్వంలోతెలుగుదేశంపార్టీఒక అద్భుతమైన రాజ కీయ వ్యవస్థగా ప్రజలతో అను సంధానమై పని చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలఇళ్లకువెళ్లినప్పుడు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలే స్వయంగా

మిగతా 2లో



## ముందుంది గొయ్యి..! పడ్డావంటే ప్రాణాలకే ముప్పు..!

- ❍ రాజీవ్ కాలనీ ప్రధాన రోడ్డులో ప్రమాదకర గోతు.. పాఠశాల,బీసీ హాస్టల్ విద్యార్థులకు నిత్యం ప్రమాదమే..!
- ❍ మార్కెట్ వీధి, పులేరు రోడ్డులోనూ పెద్ద గుంతలు.. వాహనదారులకు తప్పని ఇబ్బందులు
- ❍ ప్రమాదం జరిగాక స్పందన ఎందుకు..? ముందే గోతులు పూడ్చలేరా..?



**గోరంట్ల, ఆగస్టు 8 మనంన్యూస్ :** గొయ్యి కనిపిస్తోంది.. ప్రమాదం పొంచి ఉంది.. అయినా అధికారుల చూపు మాత్రం పడటం లేదు! గోరంట్ల పట్టణంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లలో ఏర్పడిన గోతులు వాహనదారులు, విద్యార్థులు, కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా పాఠశాలలు, హాస్టళ్లకు సమీపంలోనే ప్రమాదకర గోతులు ఉండటంతో విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాల గేటు ముందే ప్రమాదం.. గోరంట్ల పట్టణంలోని రాజీవ్ కాలనీ ప్రధాన రోడ్డులో కొన్ని రోజుల క్రితం భారీగొయ్యిఏర్పడింది. నిత్యం వాహనాలు, ప్రజల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ రహదారిలో ఏర్పడిన గోతు ప్రమాదకరంగా మారింది. దీనికి అతి సమీపంలోనే ప్రభుత్వ హైస్కూల్ ప్రధాన గేటు ఉండటంతో ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు ఇదే మార్గంలో రాకపో కలు సాగిస్తున్నారు.అదే ప్రాంతంలో బీసీ హాస్టల్ కూడా ఉండటంతో విద్యార్థుల రాకపోకలు మరింత ఎక్కువగా ఉంటాయి. ఈ నేపథ్యంలో గొయ్యి కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుం దోనని విద్యా ర్థులు, తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన చెందుతు న్నారు. ముఖ్య ంగా ద్విచక్రవాహన దారులకు ఈ గొయ్యి తీవ్ర ప్రమాద కరంగా

మిగతా 2లో

# విలువలు, దేశసేవే విద్యకు మార్గదర్శకాలు కావాలి: వెంకయ్యనాయుడు




**అనంతపురం ఆగస్టు 8 మనం న్యూస్ :** విద్యను ఒక లక్ష్యంగా, విలువలతో కూడిన సేవా మార్గంగా చూడాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు.విద్యార్థులు తమ విద్యా పరిజ్ఞానానికి సంస్కారం, విలువలు, నైతికత, క్రమశిక్షణ, తమ సంస్కృతిపై గౌరవాన్ని జోడించుకోవాలని సూచించారు. విదేశాలకు వెళ్లి విద్యను అభ్యసించి, సంపాదించవచ్చుని.. అయితే మాతృభూమికి తిరిగి వచ్చి దేశసేవ చేయాలని అన్నారు. ఆత్మవిశ్వాసం, సంకల్పం, కష్టపడి పనిచేసే తత్వంతో ఎలాంటి సవాళ్లనైనా అధిగమించి సమాజానికి, దేశానికి అర్థవంతమైన సేవ చేయగలరని పేర్కొన్నారు.అమరావతిలోని అమృత విశ్వవిద్యాపీఠం రెండో స్నాతకోత్సవానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఆంధ్రప్రదేశ్విద్య,సమాచారసాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, రియల్‌టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అతిథి గౌరవంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగామొత్తం 319మందివిద్యార్థులు పట్టాలు అందుకున్నారు. వీరిలో 280 మంది బీటెక్, 39 మంది ఎంబీఏ విద్యార్థులుఉన్నారు. ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, విద్యా పతకాలు, ధ్రువపత్రాలను అందజేశారు. విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ఆహ్వానిత అతిథులు కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యతో పాటు బాధ్యత...పట్టాలు అందుకున్న విద్యార్థులనుఉద్దేశించి మంత్రినారాలోకేశ్ మాట్లాడుతూ.. స్నాతకోత్సవం విద్యకు ముగింపు కాదని, కుటుంబం, సమాజం, దేశం పట్ల మరింత పెద్ద బాధ్యతకు ఇది ఆరంభమని అన్నారు. అమృత విశ్వవిద్యాపీఠం విద్యార్థులకు ఆలోచించడం, నాయకత్వం వహించడం మాత్రమే కాకుండా.. కరుణ, నిజాయతీతో సేవ చేయడం కూడా నేర్పుతోందని చెప్పారు.విద్యార్థులు ఉద్యోగం ఎక్కడ లభిస్తుందనే దానికంటే.. తాము ఏ సమస్యను పరిష్కరించగలమనే దానిపై దృష్టి పెట్టాలని సూచించారు. నూతన ఆవిష్కర్తలు, వ్యాపారవేత్తలు, ఉద్యోగాలను సృష్టించే వారిగా ఎదగాలని ఆకాంక్షించారు. వైఫల్యాన్ని 'నేర్చుకోవడంలో తొలి ప్రయత్నం'గా భావించాలని సూచిస్తూ.. నిజాయతీ, వినయం, పట్టుదలతో అత్యుత్తమ ప్రతిభను సాధించాలని పిలుపునిచ్చారు.కరుణతో జ్ఞానాన్ని వినియోగించాలి...అమృత విశ్వవిద్యాపీఠం కులపతి సద్గురు శ్రీమాత అమృతానందమయి దేవి 'అమ్మ' రికార్డు చేసిన సందేశంలో పట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడారు. సమాజం పట్ల బాధ్యత, కరుణతో తమ జ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు."మీ అవసరాల గురించి మాత్రమే ఆలోచించకుండా.. ప్రపంచాన్ని మెరుగుపర్చేందుకు మీరు ఏం చేయగలరో కూడా ఆలోచించాలి. మీ జీవితం ప్రపంచ సేవకు కూడా అంకితం కావాలి. ప్రేమ అనే నూనెలో తడిసిన కరుణ అనే వత్తిని వెలిగించాలి" అని అమ్మ సందేశంలో పేర్కొన్నారు.విద్య, నియామకాలు, పరిశోధనల్లో పురోగతి...అమరావతి ప్రాంగణం విద్య, ఉద్యోగ నియామకాలు, పరిశోధన రంగాల్లో సాధించిన పురోగతిని రెండో స్నాతకోత్సవం సందర్భంగా వివరించారు.ఇంజినీరింగ్విద్యార్థుల నియామకాల్లో ఇప్పటివరకు అత్యధిక వార్షిక వేతన ప్యాకేజీ రూ.48 లక్షలు కాగా.. సగటు ప్యాకేజీ రూ.6.8 లక్షలుగా నమోదైంది. అమెజాన్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, డెలాయిట్, కాగ్నిజెంట్ తదితర సంస్థలు సహా 350కుపైగా సంస్థలు నియామకాల్లో పాల్గొన్నాయి.ఎంబీఏ విద్యార్థుల నియామకాల్లో అత్యధిక వార్షిక వేతన ప్యాకేజీ రూ.12 లక్షలు కాగా.. సగటుప్యాకేజీ రూ.7.2లక్షలుగాఉంది.ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తదితర సంస్థలు సహా 22కుపైగా సంస్థలు నియామకాల్లో పాల్గొన్నాయి.ప్రాంగణంలో విద్యార్థుల పరిశోధనలకు సంబంధించి 150 పరిశోధనా ప్రచురణలు, అధ్యాపకుల నుంచి 652పరిశోధనా ప్రచురణలు వెలువడ్డాయి. 10 పేటెంట్లు నమోదయ్యాయి. బాహ్య సంస్థల నుంచి నిధులు పొందిన అధ్యాపకుల పరిశోధనా ప్రాజెక్టులు కూడా సంస్థ అభివృద్ధికి దోహదపడ్డాయి. ఈ కాలంలో ఇంటర్న్‌షిప్‌లలో విద్యార్థులు 1.6 శాతం మేర అత్యుత్తమ పనితీరు, విజయాలను సాధించినట్లు విశ్వవిద్యాలయం తెలిపింది. పట్టాలు అందుకున్న విద్యార్థులు ఇక తమ వృత్తిపరమైన ప్రయాణాన్ని ప్రారంభించనున్నారు. విద్యా నైపుణ్యం, నూతన ఆవిష్కరణలు, సామాజిక బాధ్యత, దేశ నిర్మాణం వంటి విశ్వవిద్యాలయ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలని వర్సిటీ ఆకాంక్షించింది.అమృత విశ్వవిద్యా పీఠం గురించి అమృత విశ్వవిద్యాపీఠం ప్రముఖ బహుళ శాఖల పరిశోధన ఆధారిత ప్రైవేటు విశ్వవిద్యాలయం. జాతీయ అంచనా, గుర్తింపు మండలి నుంచి అత్యున్నత ఏ++ గ్రేడ్ గుర్తింపు పొందింది. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన



మానవతావాది శ్రీమాత అమృతానందమయి దేవి 'అమ్మ' స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం 'జీవితానికి విద్య','కరుణ ఆధారిత పరిశోధన' అనే ప్రత్యేక లక్ష్యాలతో పనిచేస్తోంది. అమరావతి, అమృతపురి, బెంగళూరు, చెన్నై, కోయంబత్తూరు, ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం (ఫరీదాబాద్), హరిద్వార్, కొచ్చి, మైసూరు, నాగర్ కోయిల్‌లోని10 ప్రాంగణాల్లో విశ్వవిద్యాలయం కార్యకలా పాలు నిర్వహిస్తోంది.19అనుబంధపాఠశాలల ద్వారా 2,000 మందికిపైగా అధ్యాపకులమార్గదర్శకత్వంలో 30,000 మందికిపైగా విద్యార్థులకు విద్య అందిస్తోంది. ఇంజినీరింగ్, వైద్యం,నిర్వహణ,కంప్యూటింగ్,శాస్త్రాలు, కళలు, మానవీయశాస్త్రాలుతదితరవిభాగాల్లో 300కుపైగా పట్టభద్ర, పీజీ,డాక్టరేట్ కోర్సులనుఅందిస్తోంది. ప్రపం చ వ్యాప్తంగా ప్రముఖ విశ్వవిద్యాలయాలతో 180కుపైగా అంతర్జాతీయ భాగస్వామ్యాలను అమృత విశ్వవిద్యాపీఠం ఏర్పాటు చేసుకుంది.జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ చట్రం-2025 విశ్వవిద్యాలయాలవిభాగంలో 8వర్యాంకు, వైద్య విభాగంలో 9వర్యాంకుసాధించింది. సామాజిక, సుస్థిర అభివృద్ధికి చేస్తున్నకృషికి గుర్తింపుగా2026 టైమ్స్‌హయ్యర్ ఎడ్యుకేషన్ సస్టెయినబిలిటీ ఇంపాక్ట్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచంలోని 40 అత్యుత్తమ సంస్థల్లో స్థానం సంపాదించింది.

## డీయస్సీ సక్రమమేనని లోకేష్ నిరూపించుకోవాలి

అవకతవకలు జరగకపోతే దర్యాప్తుకు ఎందుకు బయపడుతున్నారని ప్రశ్నించారు. కష్టపడి చదివిన విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. లోకేష్ కష్టపడి చదివి డిగ్రీలు పొంది ఉంటే ఆ బాధ విలువ తెలిసేదని ఏద్దేవా చేశారు. డీయస్సీ మెరిట్ లిస్ట్ దాచేసి ప్రతిభావంతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. అభ్యర్థుల మెరిట్ లిస్ట్ ఇవ్వకుండా సెలెక్షన్ ఇవ్వడమేంటని అన్నారు. ఇప్పటికైనా మంత్రి లోకేష్ డీయస్సీపై సిబిఐతో దర్యాప్తు చేయించి, తన సచ్చీలతను నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులువేణురెడ్డి, రాష్ట్రకార్యదర్శిమధుమతిరెడ్డి,ఎంపీపీ పురుషోత్తమరెడ్డి,కన్వీనర్ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ జయశంకరరెడ్డి, ఎంపీటీసీలు ఆదినారాయణప్ప, రఘునాథ్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, మాజీ కన్వీనర్ మదిపి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ సంధ్య, దివాకర్ రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, చిన్నప్పయ్య, అయూబ్, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ తపాలా ఉద్యోగులకు నెలవారి పెన్షన్లు మంజూరు చేయండి

పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సేవలు మరియు కేంద్ర ప్రభుత్వ వివిధ సంక్షేమ పథకాల సేవలను గ్రామీణ ప్రజలకు,పట్టణ ప్రజలకు విశేషమైన తపాలా సేవలు మరియు ఆర్థికపరమైన సేవలు అందిస్తున్నారని,గ్రామీణ భారతదేశ అభివృద్ధి మరియు దేశ నిర్మాణంలో జిడిఎస్ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైనదని,అనేక మంది జిడిఎస్ ఉద్యోగులు 38 నుండి44 సంవత్సరముల పాటు నిరంతరంగా సేవలందించినప్పటికీ పదవీ విరమణ అనంతరం వారికి సాధారణ నెలవారి పెన్షన్ లభించడం లేదని,ప్రస్తుతం లభిస్తున్న పదవీ విరమణ ప్రయోజనాలు సుమారు మూడు లక్షల వరకు మాత్రమే ఉండడం వల్ల వృద్ధాప్యంలో వైద్య ఖర్చులు జీవన వ్యయాలు మరియు ఇతర ప్రాథమిక అవసరాల ను తీర్చుకోవడం చాలా కష్టంగా మారిందని,వేలాదిమంది పదవీ విరమణ చేసిన జిడిఎస్ ఉద్యోగులు మరియు వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని,కాబట్టి పదవి విరమణ చేసిన ప్రతి జిడిఎస్ ఉద్యోగికి కనీసం నెలకు ? 10000 పెన్షన్ మంజూరు చేయాలని మంత్రికి ఎంపీ అంబిక విన్నవించాడు. ఇది యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ లో ప్రతిపాదించిన సామాజిక భద్రత స్ఫూర్తికి అనుగుణంగా ఉంది. సుదీర్ఘకాలం తపాలాశాఖకు సేవలందించినజిడిఎస్ ఉద్యోగులకు వృద్ధాప్యంలో గౌరవప్రదమైనభద్రతాయుతమైన జీవితం కల్పించేందుకు ఎంతో దోహదపడుతుంది. అని మంత్రికి మెమోరండం రూపంలో అందజేశారు. ఇందుకు స్పందించిన కమ్యూ నికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పై విషయమై కేంద్ర ప్రభుత్వము, తపాలా శాఖ ఉన్నతాధికారులు మరియు ఆర్థిక మంత్రిత్వ శాఖలను సంప్రదించి మంచి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎంపీ అంబిక ఒక ప్రకటనలో తెలిపాడు.

# ఆటో ప్రయాణికుల భద్రతకు డిజిటల్ రక్షణ కవచం...

ఫిర్యాదు చేయవచ్చన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేయడం, సమీప పోలీస్‌స్టేషన్, అధికారుల ఫోన్ నంబర్లు తెలుసుకునే సదుపాయం కూడా ఉంటుందని చెప్పారు. అపనమ్మకంతో కాదు..ఆటోలకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం డ్రైవర్లపై అపనమ్మకంతో కాదని మంత్రి స్పష్టం చేశారు. ప్రయాణికులకు భద్రత కల్పించడంతో పాటు ఆటో డ్రైవర్ల వృత్తిపై ప్రజల్లో మరింత విశ్వాసం, గౌరవం పెంచడమే లక్ష్యమన్నారు. డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వృత్తికి గౌరవంతీసుకురావాలనిసూచించారు.ఈ-శ్రమలో నమోదు చేసుకోండి... అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ఆటో డ్రైవర్లు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకుని కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని మంత్రి సూచించారు. ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన వంటి పథకాల ద్వారా కుటుంబాలకు ఆర్థిక భద్రత లభిస్తుందని తెలిపారు. ఆటో డ్రైవర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం అండగాఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్ల ఆదాయంపై కొంత ప్రభావం ఉన్నప్పటికీ, మహిళల ఆర్థిక, ఆరోగ్య, కుటుంబ అవసరాల పరంగా ఈ పథకం ఎంతో ఉపయోగకర మన్నారు. ఆటో డ్రైవర్ల ఆదాయ నష్టాన్ని భర్తీ చేసే అంశంపైనా ప్రభుత్వం ఆలోచిస్తోందని చెప్పారు. పోలీసుశాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ముందస్తు భద్రతా చర్యలుచేపట్టడం అభినందనీయమన్నారు.ధర్మవరంప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, ధర్మవరం డీఎస్పీ బీవీ జగన్నాథరాజు, ఆర్డీఓ రాంభూపాల్‌రెడ్డి, సీఐలు రెడ్డప్ప, జయ నాయక్, పోలీసు అధికారులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ముందుంది గొయ్యి..! పడ్డావంటే ప్రాణాలకే ముప్పు..!

మారింది. వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా గోతిలో పడిపోయే అవకాశం ఉంది. రాత్రి వేళల్లో గొయ్యి స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. పట్టణంలోని మార్కెట్ వీధి పులేరు రోడ్డు చివరలో కూడా ఒకచోట పెద్ద గోతు ఏర్పడింది. ఈ మార్గంలో నిత్యం వాహనాల రాకపోకలు సాగుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అదేవిధంగా సాయి పెట్రోల్ బంక్ ఎదురుగా కదిరి-హిందూపురం ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న పులేరు రోడ్డులో పలు చోట్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతోవాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడు తోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనాలు గుంతలను తప్పించుకుంటూ ప్రయాణించాల్సి వస్తోంది.పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ప్రమాదకర గోతులు ఏర్పడుతున్నా సంబంధిత అధికారులు ఇప్పటివరకు శాశ్వత చర్యలు చేపట్టకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగినతర్వాత స్పందించడం కంటే.. ప్రమాదం జరగకముందే గోతులను పూడ్చి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.పాఠశాల గేటు సమీపంలోనే ప్రమాదకర గొయ్యి ఉన్నందున ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులుప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనాఅధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పట్టణంలోని ప్రధాన రహదారులు, పాఠశాలలు, హాస్టళ్ల సమీపంలోని గోతులనుగుర్తించి తక్షణమేమరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. ప్రమాదం జరిగేవరకు వేచిచూడకుండా..ముందే చర్యలుతీసుకోవాలి. విద్యార్థుల భద్రతనుదృష్టిలోఉంచుకుని రాజీవ్‌కాలనీ ప్రధానరోడ్డులోనిగొయ్యితో పాటు మార్కెట్ వీధి,పులేరురోడ్డులోని గుంతలను వెంటనే పూడ్చి రహదా రులను సురక్షితంగా మార్చాలని కాలనీవాసులు, విద్యార్థులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు

# ప్రతి ఇంటికీ సంక్షేమం.. ప్రతి ఊరికి అభివృద్ధి

వివరిస్తుండటం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ప్రజల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందమే కూటమి ప్రభుత్వ పాలనకునిజమైన కొల మానమన్నారు. రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రతి కుటుంబ సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ళు పాలనలో కొనసాగే విధంగా ప్రజలు ఆశీర్వదించాలని, ఆదరించాలని ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శి అగ్రహారం కిరణ్, వార్డ్ ఇంఛార్జీ కొండాపురం శ్రీనివాసులు, శ్రీరాములు, సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడు పూజారి శివ,సంపత్ కుమారి, పద్మజ ,గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

- నిరుద్యోగుల గొంతు నొక్కొద్దు.. నిజాలు నిగ్గు తేల్చండి..!
- విద్యాశాఖ మంత్రి లోకేష్ బాధ్యత వహించి రాజీనామా చేయాలి
- డీఎస్సీపై అనుమానాలకు సమాధానం చెప్పాల్సిందే..!
- మాజీ మంత్రి, జిల్లా వైఎస్ఆర్సీపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్





**పుట్టపర్తి (రొద్దం) ఆగస్టు 9 మనం న్యూస్ :** డీఎస్సీ–2025 నియామకాల వ్యవహారంలో చోటుచేసుకున్నాయని ఆరోపిస్తున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్రంగా దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ డిమాండ్ చేశారు. రొద్దం మేజర్ పంచాయతీలో డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలంటూ స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి రిలే నిరాహార దీక్ష మూడో రోజు కూడానిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ మీడియాతో మాట్లాడుతూ డీఎస్సీ–2025 నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ అభ్యర్థులు, నిరుద్యోగ యువత నుంచి తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో స్వతంత్ర సంస్థ అయిన సీబీఐతో నిష్పక్షపాత విచారణ జరిపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఉషశ్రీ చరణ్అన్నారు. విచారణకు ముందే ఎవరినీ దోషిగా తేల్చడంతమఉద్దేశం కాదని, అయితే ఆరోపణలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిగి నిజానిజాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. డీఎస్సీ కోసం ఏళ్ల తరబడి చదివి, కోచింగ్ తీసుకుని, కుటుంబాలకు దూరంగా కష్టపడ్డ నిరుద్యోగ యువత ఆశలను దెబ్బతీయడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడిన నియామక ప్రక్రియపై అనుమానాలు తలెత్తినప్పుడు ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాల్సింది పోయి సమస్యను నిర్లక్ష్యం చేయడం సరికాదని విమర్శించారు. విద్యాశాఖకు మంత్రి నారా లోకేష్ బాధ్యత వహిస్తున్న దున, డీఎస్సీ వ్యవహారంపై వచ్చిన ఆరోపణలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. "నియామకప్రక్రియపై ఇంతటి ఆరోపణలు వస్తున్నా బాధ్యత వహించకుండా తప్పించుకోవడం ఎందుకు?నిరుద్యోగులప్రశ్నలకుప్రభుత్వం ఎప్పుడు సమాధానం చెబుతుంది?" అని ప్రశ్నించారు. రాజకీయ విమర్శలు, ఆరోపణలకు అతీతంగా డీఎస్సీ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు జరగాలని, బాధ్యత వహించే స్థాయిలో ఉన్న మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని ఉషశ్రీ చరణ్ డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. నిరుద్యోగభృతితో పాటుయువతకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని కోరారు. ఉద్యోగం కోసం చదివిన యువతకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు, ఆరోపణలపై సమగ్ర విచారణ పూర్తయ్యే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది. యువత గొంతుకగా నిలిచి ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఉషశ్రీచరణ్ స్పష్టంచేశారు. ఈ రిలే నిరాహారదీక్షకు డీఎస్సీఅభ్యర్థులు,నిరుద్యోగ యువత, వైసీపీ యువజన, విద్యార్థి, సోషల్ మీడియా విభాగాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు

# ప్రతిభను అవమానించడం తగదు : కాలవ



**రాయదుర్గం ఆగస్టు 8 మనం న్యూస్:** ప్రతిభ ఆధారంగా 2025- డీఎస్సీలో నియమితులైన ఉపాధ్యాయులపై జరుగుతున్న అసత్య ఆరోపణలను, దాని వెనుక ఉన్న రాజకీయ కుట్రలను తిప్పికొట్టాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. నిజాన్ని ప్రజలకు వివరించేందుకు పోరాడుతున్న డీఎస్సీ ఉపాధ్యాయులకుప్రజా స్వామ్యవాదులు అండగా నిలవాలని కోరారు. కర్నూలులో డీఎస్సీ ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న సంఘీభావ ర్యాలీలో పాల్గొనేందుకు రాయదుర్గం నుంచి బయలుదేరిన ఉపాధ్యాయుల వాహనాన్ని శనివారం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుజెండా ఊపిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పోటీ పరీక్షల్లో ప్రతిభ ఆధారంగా ఎంపికై ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చిన వారిని కావాలనే అవమానించేలా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి చదివి, పోటీ పరీక్షల్లో ప్రతిభను నిరూపించుకుని ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిపై నిందారోపణలుచేయడం,వారి ప్రతిభను ప్రశ్నించడం సమంజసం కాదన్నారు. కేవలం 230 రోజుల్లోనే 180కి పైగా న్యాయపరమైన కేసులను ఎదుర్కొని,మెగా డీఎస్సీ–2025 ద్వారా 16,376 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అత్యంత పారదర్శకంగా నిర్వహించిన నియామక ప్రక్రియ ద్వారా ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చిన వారిని రాజకీయ ప్రయోజనాల కోసం లక్ష్యంగా చేసుకోవడం బాధాకరమన్నారు. దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు 2025 డీఎస్సీ ఉపాధ్యాయులు కర్నూలులో భారీ సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తున్నారని తెలిపారు. కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద నిర్వహించే ఈ ఐక్యతాకార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు తమపై జరుగుతున్న దుష్ప్రచారానికి గట్టి సమా ధానం ఇవ్వబోతున్నారన్నారు. "నిజం గడప దాటేలోపే అసత్యంఊరంతా తిరిగి వస్తుంది" అన్న సామెతను గుర్తుచేస్తూ.. అసత్య ప్రచారం ఎంత విస్తృతంగా జరిగినా చివరకు నిజమే గెలుస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సత్యాన్ని, నిజాన్ని కోరుకునే వారందరూ వారికి భరోసాగా నిలవాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రజాస్వామ్యవాదులు, విద్యావంతులు, మేధావులు సంఘీభావం ప్రకటించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి అగ్రహారం కిరణ్, రిటైర్డ్ ఎమ్.ఈ.ఓ వెంకట రమేష్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 30వ వార్డు సమస్యలకు పరిష్కారం...

- పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందన
- చెట్ల కొమ్మలు తొలగింపు.. విద్యుత్ స్తంభాల సమస్యకు పరిష్కారం



**ధర్మవరం ఆగస్టు 8 మనంన్యూస్ :** 30వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమయ్యాయి. గత నెల 28నరాములుగుడి సమీపంలో పర్యటించిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్‌ను వార్డు ప్రజలు కలిసి తమ సమస్యలను వివరించారు. కరెంట్ లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు, విరిగిపోయిన విద్యుత్ స్తంభాలు, రహదారుల సమస్యలు, విద్యుత్ ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తెలిపిన సమస్యలపై వెంటనే స్పందించిన పరిటాల శ్రీరామ్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. ఆయన సూచనల మేరకు పట్టణ టీడీపీ అధ్యక్షుడు పరిసే సుధాకర్, మాధవరెడ్డి చొరవ తీసుకున్నారు. 30వ వార్డు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమస్యలను పరిశీలించి చర్యలు చేపట్టారు. కరెంట్ లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు విరిగిపోయిన విద్యుత్ స్తంభాల సమస్యను పరిష్కరించారు. ఇతర స్థానిక సమస్యలపైనా చర్యలు తీసుకున్నారు. తమ సమస్యలను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పరిష్కరించడంతో 30వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికిచొరవ చూపిన టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# కురుబ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా బిల్లే మంజునాథ్



**అనంతపురం, ఆగస్టు 08, మనంన్యూస్ :** కురుబ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా బిల్లే మంజునాథ్ ను కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే మల్లికార్జున, జిల్లా కురవ సంఘం అధ్యక్షులు ధనస్వామి నియామక పత్రాన్ని అందజేశారు. శనివారం అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి భక్త కనకదాస కల్యాణ మండపం నందు కురువ సంఘం సమావేశం నిర్వహించారు. కురువ సంఘం రాష్ట్ర యువజన కన్వీనర్ గా ఎంపికైన బిల్లే మంజునాథ్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఆసక్తి ఉన్న వారిని తీసుకుని రాష్ట్ర, మండల నియోజకవర్గ జిల్లా యువజన సంఘం కమిటీలో పూర్తిస్థాయిలో ప్రకటించి ముందుకు తీసుకుపోయే దిశగా యువజన సంఘం అడుగులు వేస్తుందని తెలియజేశారు. ఎన్నికల్లో పార్టీలకతీతంగా మా కులస్తులకు స్థానిక సంస్థల్లో కానీ ఎలాంటి ఎన్నికలలో అయినా మా కులానికి ప్రాధాన్యత తగ్గకుండా హక్కులుడిమాండ్ల గురించిపోరాడుతుందన్నారు. అలాగే కురుబల మీద జరుగుతున్న దాడులు, భూ కబ్జాలు చేసినవారికి కురువ యువత చూపించి వారిని న్యాయస్థానంముందునిలబెట్టి బాధితులపక్షాన నిలబడతామని తెలియజేశారు.

# కుటుంబ సమస్యలు స్నేహపూర్వకంగా పరిష్కరించాలి

ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌ను పరిశీలించిన ఎస్పీ సతీష్‌కుమార్




**ధర్మవరం, ఆగస్టు 8, మనంన్యూస్ :** కుటుంబ వివాదాలను సానుభూతితో, నిష్పాక్షికంగా పరిష్కరించి ఇరు పక్షాలకు ఆమోదయోగ్యమైన మార్గాన్ని చూపాలని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ సూచించారు. ధర్మవరం టౌన్ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌ను శనివారంఆయన సందర్శించారు. కౌన్సెలింగ్‌కు హాజరవుతున్న ఫిర్యాదుదారులకు అందుతున్న సేవలు, కుటుంబ వివాదాల పరిష్కారానికి అనుసరిస్తున్న విధానం, కేసుల పురోగతిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల ఫిర్యాదుల స్వభావం, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. సమస్యలను పరిష్కరించే సమయంలో ఇరు పక్షాల అభిప్రాయాలను సమగ్రంగా తెలుసుకుని, సామరస్యపూర్వక వాతావరణంలో పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కౌన్సెలింగ్ కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు. పోలీసుశాఖ అందిస్తున్న సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం కౌన్సెలింగ్ సెంటర్‌లోని రికార్డులు, కేసుల పురోగతి,నిర్వహణతీరునుఎస్పీ పరిశీలించారు. కౌన్సెలింగ్‌కు హాజరైన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి, వారి కుటుంబ సమస్యల పరిష్కారంపై వివరాలు తెలుసుకున్నారు. అవసరమైనసూచనలుచేశారు. కుటుంబ సమస్యలు పోలీస్‌స్టేషన్ స్థాయిలోనే స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కారమయ్యేలా కౌన్సెలింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలోడీఎస్పీజగన్నాథరావు,సీఐరెడ్డప్ప, న్యాయవాదిత్రిపురసుందరి,విశ్రాంతిప్రధానోపాధ్యాయుడు చలపతి,పాత్రికేయుడురాఘవ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

– రొళ్ల బిజెపీ మండల సమన్వయ కమిటీ సమావేశంలో సీనియర్ నాయకుడు రవిభూషణ్



**రొళ్ల,ఆగస్టు 08,మనంన్యూస్:** త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాల్సిందిగా బిజెపి సీనియర్ నాయలుడు ఎస్.రవి భూషణ్ తెలిపారు.మండలకేంద్రమైన రొళ్ల బిజెపికార్యాలయంలో శనివారం సీనియర్ నాయలుడు రవిభూషణ్, బిజెపి మండల కన్వీనర్ బద్రి నాయక్ ల ఆధ్వర్యంలోబిజెపి మండలస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీజేపీ జిల్లా అధ్యక్షుడు శేఖర్ స్వామి సూచనల మేరకు మండల స్థాయి బిజెపి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారుఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, తిరంగా యాత్ర, పంచాయతీ లలో పార్టీ జండా దిమ్మల ఏర్పాటు తదితర విషయాలుపట్ల చర్చించడం జరిగిందన్నారు. వాటిని అములుపరిచే దిశగా సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాంచడం జరిగిందన్నారు.ఈసమావేశములోసీనియర్నాయకుడు రవిభూషణ్ నాయకులకు పలుసూచనలు సలహాలుఇచ్చారు. ఈసమావేశంలోసత్యసాయి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ టీ.పరమేష్,నాయకులునారాయణప్ప,ఎన్.రాయుడు, నాగరాజ్, రాఘు,రవి, నాగ, హనుమంతు, గోవిందు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కారం



**ఆత్మకూరు ఆగస్టు 8 మనంన్యూస్ :** మండల పరిధిలోని తోపుదుర్తి గ్రామంలో విద్యుత్ సమస్య కారణంగా గ్రామంలో నీటి సమస్య ఉండేది ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ధర్మవరపు బాలాజీ స్పందించి నూతనంగా విద్యుత్తులైన ఏర్పాటు చేయించి సంబంధిత విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు కనెక్షన్ ఇప్పించారు దీంతో నీటి సమస్య తీరింది అని తోపుదుర్తి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## తులసిదామ వృద్ధాశ్రమంనకు 4 వీల్ చైర్స్ 4 వాకర్లు 6 వాకింగ్ స్టిక్కులు పంపిణీ

– దాతలు పుట్టపర్తి ఏంజెల్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు

– వృద్ధాశ్రమం నిర్వాహకులు తిమ్మప్ప

**మడకశిర,ఆగస్టు 08,మనంన్యూస్:** మడకశిర మండలంలోని తులసిదామ బృద్దాశ్రమంలోని వికలాంగులకు పుట్టపర్తిలోని ఏంజెల్ ట్రస్ట్ నిర్వాహకులు నవీన్ కృష్ణ,నూసిన్ వారు భగవాన్ శ్రీ సత్యసాయి వారి ప్రసాదంగా మడకశిర మండలం చక్రం శ్రీ తులసీదామా వృద్ధాశ్రమంలో గల వృద్ధులకు, వికలాంగులకు అవసరమైన 4 వీల్ చైర్లు,4 వాకర్లు 6 వాకింగ్ స్టిక్లు లను శ్రీ సత్య సాయి సేవ దళ సభ్యుల ద్వారా అందజేసినట్లు ఆశ్రమం నిర్వాహకులు తిమ్మప్ప తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వృద్ధాశ్రమం నకు సహకరించిన వారికి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి అనుగ్రహం ఆశీర్వాదంతో అష్టైశ్వర్యాలు కలగాలని అయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి.శంకర్ కన్వీనర్, కె కిరణ్ కుమార్ , కె.వెంకటేష్ , వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు తిమ్మప్ప,శివరామకృష్ణ,వృద్ధులు పాల్గొన్నారు.



# మంచోడు.... (బాలాజీ)

▪ నాయకత్వంతో ఆత్మకూర్ అభివృద్ధి ▪ పార్టీలకతీతంగా సేవలు ▪ పగవాన్ని సైతం క్షమించే గుణం ▪ ప్రతిపక్ష పార్టీలలో నాయకుల సైతం ప్రశంసలు



ఎమ్మెల్యే సునీతమ్మతో సోదరుడు బాలాజీ

**ఆత్మకూరు ఆగస్టు 8 మనంన్యూస్ :** రాజకీయాల్లో నాయకత్వం వేరు మానవత్వం వేరు అవి రెండు కలబోసిన మహా నాయకుడు ప్రజా సేవకుడు పరిటాల సునీతమ్మ సోదరుడు ధర్మవరపు బాలాజీ అని ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అధికార ప్రతిపక్ష పార్టీల నాయకుల సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు రాప్తాడు నియోజకవర్గంలో ఆత్మకూరు మండలం ఉంది 17 పంచాయితీలు 25 గ్రామాలు ఉన్నాయి పరిటాల సునీతమ్మ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తుంది అక్క ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలానికి ప్రధాన సేవకుడిగా సోదరుడు ధర్మవరపు బాలాజీ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు ఆయన నాయకత్వంలో మండలంలోని ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుగులు తీస్తుంది ప్రధానంగా గ్రామాలకు లింకు రోడ్లు వీధుల్లో సిమెంట్ రోడ్లు మంచినీటి పథకాలు శుద్ధి జల కోసం వాటర్ ప్లాంట్లు వంటి ప్రజలకు అవసరమైనటువంటిఅనేక అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు జరుగుతున్న అభివృద్ధిపై టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలే కాకుండా వైసిపి పార్టీ లోని కొంతమంది నాయకుల సైతం పార్టీలకతీతంగా వారి మన్ననలు పొందడం విశేషం మండలంలో అభివృద్ధి ఒక ఎత్తు అయితే పరిటాల కుటుంబం ఇంటి వద్ద ఒక ఎత్తు సమస్యతో ఇంటి వద్దకు వెళ్లిన ఏ పార్టీ నాయకుడైన కార్యకర్త అయిన ప్రజలైన వారి సమస్య పరిష్కరించడమే కాకుండా వెళ్లిన వారి ఆకలి తీరుస్తూ తగిన గౌరవం ఇవ్వడం కుటుంబం యొక్క సంస్కారం ప్రత్యేకత ఉదాహరణకు వైసీపీ పార్టీలోనే కొంత మంది నాయకులు వారి సమస్యపై బాలాజీని సంప్రదిస్తే పరిష్కరించిన సంఘటనలు కోకొల్లులో ఉన్నాయి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పై ఒత్తిడి తెచ్చి ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేయించి ఆత్మకూరు మండల ముఖచిత్రంలో అభివృద్ధి మార్క్ చూపించారు అందుకే ఆత్మకూరు మండలంలోని చిన్న వయసు నుండి వృద్ధ వయసున్న ప్రతిఒక్కరికిబాలాజీ అన్న పేరు ఆత్మీయతకు ఆదర్శంగా నిలిచింది ప్రతిపక్ష పార్టీల నాయకులను సైతం గౌరవించి వారి మదిలో మంచి స్థానం ఉన్నదంటే మంచితనానికి నిదర్శనంగా నిలుస్తుండడం ఇలాంటి వ్యక్తి మండలానికి సుపరిచితుడుగాఉండడంగర్వకారణంగా ఉందని ప్రజలు భావిస్తున్నారు మరిన్ని కాలాలు ఆత్మకూరుకు రథసారధిగా ఉండాలని ఆకాంక్షించారు



అన్నదానం కార్యక్రమంలో బాలాజీ

## నిడగల్లు శ్రీ యోగా లక్ష్మీ నరసింహ స్వామికి విశేష పూజలు

– స్వామి వారిని దర్శించుకున్న పావగడ సీనియర్ సివిల్ జడ్జి మాదేశ్ దంపతులు



**అమరాపురం,ఆగస్టు 08,మనంన్యూస్:** అతి పురాతనంగా వెలసిన శ్రీ క్షేత్రం నిడగల్లులో ఆషాఢ మాసం ఆఖరి శనివారం సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామివారికి విశేషమైనటువంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి నట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ తెలిపారు.ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృత అభిషేకాలు, అర్చనలు ప్రాకారోత్సవాలను ఘనంగా నిర్వహించి,స్వామి వారికి మహా మంగళ హారతినిచ్చి తీర్థ ప్రసాదం వితరణ చేసారు. భక్తులకు దేవస్థానం అభివృద్ధి కమిటి సేవా సేవా



ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానసోహాలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో పావగడ న్యాయాధిశులయినటువంటి సీనియర్ సివిల్ జడ్జి వి.మాదేశ్ శ్రీమతి ముని రత్నమ్మలు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు.మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు.అదేవిదంగా పావగడకు చెందిన లాయ ర్లు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జిలుస్వామి వారిని దర్శించుకున్నారు.విరితో పాటునిడగల్ టూరిస్ట్పోలీసులుధనరాజు, పరమేష్ లు స్వామి వారిని దర్శించుకుని శ్రీ రామతీర్థంలో





పరిశుభ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రాకారోత్సవంలో పాల్గొని నరసింహస్వామి దర్శనం చేసుకుని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా జడ్జి కుటుంబ సభ్యులకు అర్చకులు శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలోఈప్రాంతవాసులే కాక కర్నాటక, ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచిఅధికసంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

## నేతన్నల ఆధ్వర్యంలో నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం..



**సోమందేపల్లి టౌన్ ఆగస్టు 8 మనంన్యూస్ :** చేనేతల మనగుడి కోసం ఏపీలోని కుటుంబ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని, అందులో భాగంగానే రాష్ట్రంలోని 72 వేలమంది చేనేతలకు 25000 చొప్పున ఆర్థిక సాయంఅందించడంపట్ల సోమందేపల్లి మండలంలోని చేనేతలు హర్షం వెలిబుచ్చారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి సవిత చిత్ర పటాలకు కూటమి నాయకులతో కలిసి పాలభిషేకం చేసారు. నేతన్న సేవ పథకం ద్వారా చేనేతలకు 25 వేలు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో నేతన్న సేవ లేకున్నా, మంత్రి సవిత చొరవతో ఈ పథకం ద్వారా 25 వేలు నేతన్నకు వేసినందుకు సీఎం కు ధన్యవాదాలుతెలిపారు.వైసీపీహయాంలో నేతన్నకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్రవాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డీవీ ఆంజనేయులు, మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేశులు, మాజీ కన్వీనర్ సిద్దలింగప్ప, పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి,పట్టణ ఉపాధ్యక్షులు ఆకుల రమణ, పిఎన్రామాంజి,ఆన్సర్ బాషా,శివశంకర్ యాదవ్, నాగరాజ్ యాదవ్, డిఆర్ సోమశేఖర్, డీలర్ పెద్దకొడిపల్లిప్రకాష్,బాలు,పరందమా, జనసేన నాగరాజు,జక్కా చంద్ర,ఉప్పర బాబయ్య, చలపతి, కొట్టాల్మన్సూర్, బంగారు,నేతన్నలు నారాయణ స్వామి,గోవింద్,రామకృష్ణ, వేణు, ఆచారి,నరసింహ, రాధా, చంద్ర, జనసేన వరలక్ష్మి పాల్గొన్నారు.



# నషా కాదు.. నైపుణ్యం కావాలి...!

■ వ్యసన రహిత యువతతోనే వికసిత్ భారత్ ■ నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్




**ధర్మవరం, ఆగస్టు 8 మనంన్యూస్ :** “సిగరెట్ కాదు.. శిక్షణ కావాలి. మద్యం కాదు.. మంచి భవిష్యత్తు కావాలి. డ్రగ్స్ కాదు.. డ్రీమ్స్ కావాలి. నిషా కాదు.. నైపుణ్యం కావాలి. వ్యసనం కాదు.. విజయం కావాలి” అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపితేనే 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించగలమన్నారు. ధర్మవరం పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ‘10 నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మద్యం, బీడి, సిగరెట్, గుట్కా, గంజాయి, డ్రగ్స్‌తో పాటు మొబైల్ ఫోన్ వ్యసనం కూడా పిల్లలు, యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. వ్యసనాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు చదువు, ఉద్యోగం, కుటుంబ, సామాజిక జీవితం దెబ్బతింటాయని చెప్పారు. తల్లిదండ్రులు గమనించాలి...పిల్లల ప్రవర్తనలో మార్పులు, చదువుపై ఆసక్తి తగ్గడం, మానసిక ఇబ్బందులు కనిపిస్తే తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని సూచించారు. పిల్లలను మందలించడం కంటే స్నేహపూర్వకంగా మాట్లాడి సమస్యలనుగుర్తించి అవసరమైనప్పుడు కౌన్సెలింగ్, వైద్య సహాయం అందించాలన్నారు. పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరీక్షల్లో మొబైల్ అడిక్షన్‌ను గుర్తించడానికీ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. మద్యం, డ్రగ్స్ మత్తులో తీసుకునే నిర్ణయాల వల్ల ప్రమాదాలు, హింస, నేరాలు చోటుచేసుకుంటు న్నాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రాజమండ్రిలో మద్యం మత్తులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రతిభావంతురాలైన యువతి మృతి చెందిన ఘటనను ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలు కుటుంబాలతో పాటు సమాజానికి తీరని నష్టంకలిగిస్తాయనిచెప్పారు.సమష్టి కృషితోనే నిర్మూలనమాదకద్రవ్యాల ఉత్పత్తి, సరఫరా, అక్రమ





రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుం టోందని మంత్రి తెలిపారు. వ్యసనానికి గురైన వారినికేవలంనేరస్తులుగా చూడకుండా కౌన్సెలింగ్, వైద్య చికిత్స, పునరావాసం అందించి సాధారణ జీవితంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంద న్నారు. డీ-అడిక్షన్, ఇంటిగ్రేటెడ్ రిహాబిలి టేషన్ కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నట్లు వివరిం చారు.స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా తదితర అవకాశాలనుయువతసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృ తిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. వ్యసనాల నిర్మూలన ప్రభుత్వం ఒక్కటే చేయగలిగే పని కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, విద్యా సంస్థలు, స్వచ్ఛందసంస్థలు, వైద్యులు, పోలీసులు, ప్రజలుకలిసికట్టుగాపనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాం భూపాల్‌రెడ్డి, డీఎస్పీ బీవీ జగన్నాథ్‌రాజు, బ్రహ్మ కుమారి నిర్వాహకులు రాధా, శారద, కల్పన, గోపి పాల్గొన్నారు.


## ఘనంగా ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ జన్మదినోత్సవం వేడుకలు



**అమరాపురం,ఆగస్టు 08, మనంన్యూస్:** అమరాపురంనకు చెందిన ప్రముఖ ఆగమ ప్రవీణులు స్వర్గీయ నరసింహ బట్టర్ తనయుడు నిడగల్లు శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ జన్మ దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సం దర్భంగా కుటుంబ సభ్యులు,భక్తులతో కలసి కేక్ కట్ చేసి ప్రజలకు, భక్తులకు స్వీట్స్ పంచి పెట్టారు. శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సంద ర్భంగా ఎందరో మహా నుభావులు హరీష్‌బట్టర్‌కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక్షంగా, పరోక్షంగా,ఫోన్లో, మెసేజ్, వాట్సాప్, సోషల్ మీడియా, తదితర విధాలుగా శుభాకాంక్షలుయి తెలియజేసి దీవించిన ప్రతిఒక్కరికి హరిస్వామిపేరుపేరునకృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేసారు.

## డీఎస్సీ అవకతవకలపై వైఎస్సార్‌సీపీ రిలే నిరాహార దీక్ష

**డి. హీరేహాళ్ ఆగస్టు 8 మనంన్యూస్:** డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో శనివారం రాయదుర్గం పట్టణంలో రిలేనిరాహార దీక్ష చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలో, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నిర్వహించిన ఈ నిరసన కార్యక్ర మంలో పార్టీ నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.డి.హీరేహాళ్‌మండల వైఎస్సార్‌సీపీ యువ జనవిభాగంఅధ్యక్షుడుహెచ్‌కే హనుమంతరెడ్డిరవీంద్రరెడ్డి,రాముతుల్లా, సుద ర్శన్‌రెడ్డి,తోడే వెంకటేష్, మంజునాథ్, శంకరప్ప, అంజిరెడ్డి, మోహన్, శివప్ప రిలే నిరాహారదీక్షలోపాల్గొన్నారు.డీఎస్సీనియామకాల్లో చోటు చేసు కున్నట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని, అర్హులైన అభ్యర్థులకు న్యాయంచేయాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.




# సీసీ హరి ఆధ్వర్యంలో బోనాల కరపత్రం విడుదల..

వైభవంగా చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు నిర్వహిస్తాం..


**సోమందేపల్లి టౌన్ ఆగస్టు 8 మనం న్యూస్ :** జగన్మాత సృష్టికర్త ప్రపంచ మానవాళికి కొంగు బంగారమై విరాజిల్లు శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు, మాస్టర్ వీవర్ సిసి హరి పేర్కొన్నారు. సుమారు 1500 బోనాలతో కనుల పండుగగా అమ్మవారి బోనాల జాతర జరగనుంది. ఈ సందర్భంగా శనివారం సోమందేపల్లి లోని చౌడేశ్వరి కల్యాణ మండపం లో కుల బాంధవుల సమావేశాన్ని నిర్వహించారు. బోనాలకు సంబంధించిన పంప్లెట్ ని తోగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు సీసీ హరి సమక్షంలో జ్యోతి సంఘం అధ్యక్షులు బండారు శీనా బోనాలకు సంబంధించిన పంప్లెట్ ని విడుదల చేసారు.ఈ సందర్భంగాసీసీ హరి మాట్లాడుతూ ప్రతి ఏటా ఆషాడ శుద్ధ అమావాస్య రోజున చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. తెలంగాణ తరహాలో అమ్మవారికి బోనాలను సమర్పిస్తామని, ముఖ్యంగా యువతులు చిన్నారులు అమ్మవారి బోనాలు తలపై ధరించి గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించడం జరుగుతుందన్నారు. నాడు జరిగే కార్యక్రమానికి కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రతి మహిళా, ప్రతి యువతి సాంప్రదాయ



దుస్తుల్లో బోనాలు మోయాలని, బుధవారం ఉద యం 8గంటలకుపెద్దమ్మ గుడివద్దకు చేరుకోవా లని, అక్కడి నుండి గ్రామ పుర వీధుల్లో బోనాలు ఎత్తుకుని వేద మంత్రాలతో, వాయిద్యాల ధ్వను లతో ర్యాలీగా చౌడేశ్వరి అమ్మవారి గుడి వద్దకు బోనాలుచేరుకుంటాయన్నారు.ఈ పంప్లెట్ ఆవి ష్కరణకార్యక్రమంలోపూజారి ఈశ్వరయ్య, బండరు శివ, రంగన ఉపేంద్ర,జయరాం, గట్టు మహేంద్ర, రంగనగోపాల్,వెంకటేష్‌తదితరులు పాల్గొన్నారు...

## లేపాక్షిలో బీజేపీ మండల సమావేశం

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి: మిట్ట వంశీకృష్ణ



**లేపాక్షి, ఆగస్టు 8, మనంన్యూస్:** భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్ స్వామి ఆదేశాల మేరకు లేపాక్షి బీజేపీ మండలఅధ్యక్షులుఎం.నరసింహమూర్తి అధ్యక్షతన మండలస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర యువమోర్చా మాజీ అధ్యక్షులు, లేపాక్షి మండల నూతన ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన మిట్ట వంశీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ‘మన ఊరు-మన జెండా’ కార్యక్రమం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం తదితర అంశాలపై మిట్ట వంశీ దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజలకు చేరువగా ఉండా లని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అలాగే కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆదిమూర్తి, రాష్ట్ర యువమోర్చా అధికార ప్రతినిధి రవితేజ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గోపాల్, చంద్రశేఖర్, ఆనందప్ప, మండల ప్రధాన కార్యదర్శులు నరసింహమూర్తి, బి. రాజు, జిల్లా నాయకులు వేణుగోపాల్, గోవింద్ రెడ్డి, చెరువు సంఘం అధ్య క్షులు నాగేంద్ర, యువమోర్చా మండల అధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, రమేష్, అమర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఉష, మాలతి తదితరులు పాల్గొన్నారు.అలాగే మాజీ మండల అధ్యక్షులు బద్రి, దత్తురెడ్డి, నీరుగంటి అంజి, రవిశంకర్, కొండూరు నాగరాజు, నగేష్, నరసింహమూర్తితో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## సైబర్ నేరాలు, మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... సిఐ వెంకటేశ్వర్లు

**కదిరి రూరల్ ఆగస్టు 8 మనంన్యూస్:** పట్టణంలో ప్రజలు సైబర్ నేరాలు మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం కదిరి పట్టణంలోని 35వ వార్డులో నీ ఎర్రగుంట్ల పల్లిలో ప్రజలకు డ్రగ్స్ మత్తు పదార్థాలు గంజాయి తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగాఉండాలని పట్టణ సీఐ వెంకటేశ్వర్లు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఎర్రగుంట్లపల్లి గ్రామస్తులకు నేరాలపై వీడియోల ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి,సైబర్ నేరాలు, మోసాలపై గ్రామస్తులకు సూచనలు సలహాలను తెలియజేశారు. పట్టణంలోఅపరిచిత వ్యక్తులపట్ల అప్రమత్తంగాఉండాలనన్నారు.ఆన్‌లైన్ మోసాల బారిన పడకు ండాజాగ్రత్తలు పాటించాలని,నేరాల నివారణలో ప్రజల సహకారం కీలకమని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలను ప్రజలు పోలీసులకు తెలియజేయాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలుపలు సందేహాలు పోలీసుల దృష్టికి తీసుకెళ్లడంతో వారీ సందేహాలను పోలీస్ అధికారులు నివృత్తి చేశారు. సీఐపోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలో ప్రజలకు పోలీసు సేవలపై అవగాహనకల్పించి,నేరాలను అరికట్టేందుకుప్రజలుపోలీసులకు సహకరించా లన్నారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని సీఐ తెలిపారు.



## చేనేతలకు ఉచిత కంటి వైద్యం శుభదాయకం

- శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- ఆగస్టు 8 నుంచి 22 వరకు వైద్య సేవలు



**ధర్మవరం, ఆగస్టు 8, మనం న్యూస్ :** చేనేత కార్మికులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్‌బీఐ కాలనీలోని మధు కంటి వైద్యశాలలో రిటైర్డ్ కంటి అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని శనివారం మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవల నుంచి విరమణ పొందిన అనంతరం కూడా డాక్టర్ నరసింహులు ప్రజల కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వివిధ వర్గాల వారికి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చేనేత కార్మికుల కోసం ఆగస్టు 8 నుంచి 22వ తేదీ వరకు కంటి పరీక్షలు, వైద్య సేవలు అందించడం సంతోషకరమన్నారు. చేనేత కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కంటి పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సూచించారు. నేత కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ మహిళా నాయకురాలు సంకారపు జయశ్రీ, చేనేత నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంజేపీ జూనియర్ బాలికల కళాశాలలో ఫ్రెషర్స్ వేడుకలు

**గుడిబండ ఆగస్టు 8 మనం న్యూస్ :** గుడిబండ మండల కేంద్రంలోని ఎం జె పి బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థినులు, ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంవిద్యార్థినులసందడితో కళకళలాడింది. కార్యక్రమానికి ప్రిన్సిపల్ వరలక్ష్మి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొని తమలోని ప్రతిభను వెలికితీయాలని సూచించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపల్ అనురాధ, కళాశాల కమిటీ అధ్యక్షుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి దశలో సమయపాలన, క్రమశిక్షణ,పట్టుదల ఎంతోముఖ్యమనిపేర్కొన్నారు. అనంతరంవిద్యార్థినులు నిర్వహించిన నృత్యాలు,పాటలు,సాంస్కృతికకార్యక్రమాలుఆకట్టుకున్నాయి. విద్యార్థినులు ఉత్సాహంగాపాల్గొని వేడుకలనుఆనందోత్సాహాలమధ్యనిర్వహించారు. అధ్యాపకులు, సిబ్బంది, ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు పాల్గొన్నారు.




## కార్మిక హక్కుల కోసం సమరశంఖం.. ఈనెల 10న జైల్‌భరో

- కార్మికులు.. రైతులు.. ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలి
- ఆగస్టు 10న జైల్‌భరో, ఆందోళనలను జయప్రదం చేయాలి
- కుల, మతాల పేరుతో ప్రజలను విడదీసే విధానాలను తిప్పికొట్టాలి
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు,



**పుట్టపర్తి, ఆగస్టు 8 మనంన్యూస్ :** కార్మికులు, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, చిరు వ్యాపారులు, ప్రజల జీవనోపాధులు, హక్కులపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ, ఏపీ రైతుసంఘం, కౌలురైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల శ్రీ సత్యసాయి జిల్లా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే గోరంట్ల పట్టణంలోని మైనార్టీ షాదీ మహల్ వద్ద సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు స్థానిక సిఐటియు నాయకులు, కార్మికులు అంగన్వాడి వర్కర్స్‌తో కలసి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు, మాట్లాడుతూ కులాలు, మతాల పేరుతో ప్రజలను విభజించే విధానాలను తిప్పికొట్టి రాజ్యాంగ విలువలు, లౌకికతత్వం, ప్రజల హక్కులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని,ఆగస్టు 10న నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న జైల్‌భరో, ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని,కార్మికులు, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, చిరు వ్యాపారులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలపై గళమెత్తాలని,కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్, ఆర్టీసీ, మున్సిపాలిటీల్లో ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేసి ప్రజా సంస్థలను పరిరక్షించాలని,రైతు ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలి పంటల ఉత్పత్తి ఖర్చులపై అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని, కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని శ్రీ సత్యసాయి జిల్లాలోని 32 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని,ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలి,మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించి రోజుకు రూ.600 కనీస వేతనం ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలని,పేదలకు ఇళ్లు.. రైతులకు భూములు...చిలమత్తూరు, పాలసముద్రం, పెనుకొండ, కదిరి ప్రాంతాల్లో గుడిసెలు వేసుకొని తాత్కాలిక ఆవాసాల్లో నివసిస్తున్న అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు, గృహాలు మంజూరు చేయాలని, పరిశ్రమలు, సైన్స్ సిటీ ఏర్పాటు చేస్తామని భూములు సేకరించి అభివృద్ధి చేయని ఓడీసీ, లేపాక్షి, మడకశిర, పరిగి ప్రాంతాల్లోని రైతుల భూములను తిరిగి రైతులకు అప్పగించాలని,జిల్లావ్యాప్తంగా చుక్కల భూముల సమస్యలను పరిష్కరించి అర్హులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని, రహదారి సౌకర్యం లేని రైతుల భూములకు రస్తాలు ఏర్పాటు చేయాలని,ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలి చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, జిల్లా కేంద్రం పుట్టపర్తిలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలని, జిల్లాలో అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని, దళిత కాలనీల్లో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని,శ్రీ సత్యసాయి, శ్రీరాంరెడ్డి వాటర్ వర్కర్స్‌కు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, పుట్టపర్తిలో డీఆర్‌డీఓ సంస్థ సేకరించిన భూములకు ఎకరాకు రూ.కోటి పరిహారంతో పాటు ప్రత్యామ్నాయ భూమి అందించాలని,ప్రజల హక్కులు, జీవనోపాధుల పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములై ఆగస్టు 10న నిర్వహించే జైల్‌భరో, ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గోరంట్ల మండల కార్యదర్శి కమల్ భాష, ఉప కార్యదర్శి అంజనప్ప, అంగన్వాడి క్లస్టర్ లీడర్ నాగ జ్యోతి, ప్రమీల, మంజుల, గాయత్రి, ఈశ్వరమ్మ,నూర్జహాన్, ఆసియా బాను, లక్ష్మీ నరసమ్మ,కీర్తన, నిర్మల, మనోహరమ్మ, సువర్ణ రేఖ, అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

## కరువు కోరల్లో రైతన్న.. ప్రభుత్వం మేల్కొనాలి



**రాయదుర్గం, ఆగస్టు 8 మనంన్యూస్ :** ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితులతో రాష్ట్రంలో వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొం టోందని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం నియోజకవర్గ అధ్యక్షులు, ఇన్‌చార్జి గౌని ప్రతాప్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సకాలంలో వర్షాలు కురవక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ తగిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని విమర్శించారు. జిల్లాల వారీగా పంటల పరిస్థితిని సమీక్షించి, నష్టాలను వెంటనే అంచనా వేయాలని డిమాండ్ చేశారు. రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు తక్కువ నీటితో సాగు చేసే చిరుధాన్యాలు, అపరాల వంటి ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ఉచితంగా లేదా సబ్సిడీపై అందించాలని కోరారు. రిజర్వాయర్ల నుంచి చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందేలా ప్రత్యామ్నాయ నీటి పారుదల చర్యలు చేపట్టాలని, కరువు పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేయాలి.రైతులకు కొత్తగా వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడంతో పాటు పంట నష్టాలను అంచనా వేసి సమగ్ర పంటలబీమావర్తింపజేయాలనిడిమాండ్‌చేశారు. డిమాండ్లుఇలాఎండిపోయిన,దెబ్బతిన్న పంటలకు ఎకరాకు తగిననష్టపరిహారం చెల్లించాలి. ప్రత్యా మ్నాయ పంటలవిత్తనాలనుఉచితంగా లేదాసబ్సి డీపై అందించాలి. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించే చర్యలుచేపట్టాలి. వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేయాలి. రైతులకు వడ్డీ లేని కొత్త రుణాలు అందించాలి. పంటనష్టాలకు ఉచిత సమగ్ర పంటల బీమాకల్పించాలి. పాడిరైతులకుదాణా,గ్రాసం కోసం ప్రత్యేక సబ్సిడీలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.

- వర్షాభావంతో పంటలు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదు
- రైతులకు నష్టపరిహారం.. రుణాల రీషెడ్యూల్ చేయాలి
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గౌని డిమాం

## పెన్షన్ ఇప్పించండి అంటూ పిఎఫ్ కమిషనర్‌కు వినతి




**కదిరి రూరల్ ఆగస్టు 8 మనం న్యూస్:** కదిరి ఆర్టీసీ డిపోలో గంగప్ప డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ 2019 సంవత్సరంలో పదవి విరమణ పొందిన ఇప్పటివరకు పిఎఫ్ కార్యాలయం నుండి ఎంప్లాయిస్ పెన్షన్ మంజూరు చేయలేదని వెంటనే పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని పిఎఫ్ కమిషనర్ కు శనివారం వినతి పత్రం పంపినట్లు కదిరి డిపో రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు హరి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 జూన్ నెలలో ఏపీఎస్ఆర్టీసీ కదిరి డిపోలో డ్రైవర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన కె. గంగప్ప ఉద్యోగి నెం. 405549 కు ఇప్పటివరకు ఎంప్లాయీస్ పెన్షన్ మంజూరు కాకపోవడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారనీ.పదవీ విరమణ చేసి సుమారు 8 సంవత్సరాలకు పైగా గడిచినప్పటికీ తనకు రావలసిన ఈ పిఎస్ పెన్షన్ అందలేదని గంగప్ప ఆవేదన చెందుతున్నట్లు ఆయన తెలిపారు. పెన్షన్ మంజూరు కోసం ఇప్పటికే పలుమార్లు పీఎఫ్ అధికార ులను, ఆర్టీసీ ఉన్నతాధికారులను, ప్రజాప్రతినిధు లను కలిసి, మెయిల్ ద్వారా, రిజిస్టర్డ్ పోస్టు ద్వారా విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని ఆయన వాపోయారు.తన పెన్షన్ కేసుకు సంబంధించిన పత్రాలు పీఎఫ్ కార్యాలయం, కడపలో పోయినట్లు అధికారులు తనకు తెలిపారని గంగప్ప పేర్కొన్నారనీ. బర్కత్ పూర, పీఎఫ్ కార్యాలయం నుండి ఆ పత్రాలను తిరిగి తెప్పించిన అనంతరం పెన్షన్ మంజూరు చేస్తామని కడప పీఎఫ్ అధికారులు తనకు ఫోన్ ద్వారా చెబుతు న్నారని ఆయన తెలిపారు. తిరగని కార్యాలయం లేదు, అడగని అధికారి లేరు. పదవీ విరమణ చేసిన ఉద్యోగికి వృద్ధాప్యంలో పెన్షన్ ఎంతో అవసరం. 65 సంవత్సరాలు దాటిన వయస్సులో ఆర్థిక ఇబ్బందులతో, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న గంగప్పకు ప్రభుత్వం ఇంతకాలం పెన్షన్ మంజూరు చేయకపోవడం ఎంతో బాధాకరమని. ఈ సమస్య కారణంగా తీవ్ర నిరాశకు గురవుతున్నాను. ఇకనైనా అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి నా పెన్షన్ వెంటనే మంజూరు చేయాలి" అని గంగప్ప కోరారు.తన సమస్యను హైదరాబాదు పీఎఫ్ కార్యాలయంలో అధికారి పి. శ్రీకాంత్ కు కలిసి తమ సమస్యను వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ సమస్య ప్రత్యేకంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి, పెన్షన్ కేసును త్వరితగతిన పరిష్కరించాలని గంగప్ప కోరారు.కదిరిడిపో రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు హరిమోహన్, రవీంద్ర లు మాట్లాడుతూ, పదవీ విరమణ చేసినఉద్యోగికి సంవత్సరాల తరబడి పెన్షన్ అందకపోవడం బాధాకరం. గంగప్పకు న్యాయం జరిగే వరకు ఆయనకుఅండగాఉంటామనీ.సంబంధిత పీఎఫ్ అధికారులు వెంటనే స్పందించి, పెన్షన్ మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలనీ వారు డిమాండ్ చేశారు .వృద్ధాప్యంలో ఉన్నరిటైర్డు ఉద్యోగిగంగప్ప పెన్షన్ సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించి, పెన్షన్‌ను తక్షణమే మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కదిరి డిపో రిటైర్డు ఉద్యోగుల సంఘం కోరినట్లు వారు తెలిపారు.

## అనుమతి లేని ట్యూషన్ల నిర్వహణ , ఎస్సీ వర్గాలపై వివక్ష, కుల దూషణలకు పాల్పడుతున్న శ్రీ వివేకానంద స్కూల్ యాజమాన్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలి



**ఉరవకొండ ఆగస్టు 8 మనంన్యూస్** : ఉరవకొండ పటంలో ఉన్నటువంటి శ్రీ వివేకానంద స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కుతూ, ఎలాంటి అధికారిక అనుమతులు (పెర్మిషన్స్ ) లేకుండా ఇష్టానుసారంగా అనధికారిక ట్యూషన్లను నిర్వహిస్తోంది. దీనివల్ల విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెరగడంతో పాటు నిబంధనల తుంగలో తొక్కుతూ అనుమతులేని ట్యూషన్ నడుపుతూ అదేవిధంగా ఇది ఇలా ఉండగా, పాఠశాల యాజమాన్యం విద్యార్థి సంఘాల నాయకుల పట్ల, ముఖ్యంగా ఎస్సీ (ఎస్టీ) వర్గానికి చెందిన వారి పట్ల అత్యంత వివక్షా పూరితంగా వ్యవహరిస్తోంది.ఎస్సీ కులాలకు చెందిన విద్యార్థి సంఘ నాయకులు మరియు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి "మీరు తక్కువ కులం వాళ్ళు" అంటూ కుల పేరుతో దూషిస్తూ, తీవ్రమైన అవమానకర రీతిలో మాట్లాడుతున్నారు. విద్యాలయాలు విద్యను పంచాల్సిన ప్రదేశాలుగా కాకుండా, కుల వివక్షను ప్రదర్శించే వేదికలుగా మారుస్తుండడం అత్యంత బాధాకరం మరియు చట్టరీత్యా నేరం అదేవిధంగా అనుమతి లేని ట్యూషన్ నడుపుతున్నటువంటి శ్రీ వివేకానంద స్కూల్ పైన విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము తప్పనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కార్యక్రమాలు చేపడతామని సందర్భంగా తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో పిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.హిరణ్య , ఎం వి ఎం ఎస్ పృథ్వీరాజ్, జాన్, హేమంత్, సురేష్, సాహిద్ తదితర్లు పాల్గొన్నారు

## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**కదిరి రూరల్ ఆగస్టు 8 మనంన్యూస్**: రూరల్ పరిధిలోని ఎగువపల్లి రెవెన్యూ గ్రామంలో శనివారం మీ భూమి,మీ హక్కు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగువపల్లి గ్రామం లోని రైతులకు 334 రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు కావడంతో వాటిని సంబంధిత రైతులకు ఎగువపల్లి లోని స్వర్ణ గ్రామ కార్యాలయం లో పంపిణీ చేసినట్లు తాసిల్దార్ రెడ్డి శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రెడ్డి శేఖర్మాట్లాడుతూ, పట్టాదారు పాసుపుస్తకాలు భూహక్కులకుసంబం ధించిన ముఖ్యమైన పత్రాలు కావడంతో వాటిని జాగ్రత్తగా భద్రపరచు కోవాలని రైతులకు సూచించారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, గ్రామంలో ఎక్కడైనా ఉమ్మడి భూములు ఉన్నట్లయితే,సంబంధితనిబంధనల ప్రకారంవాటినివిడిగాచేసుకు నేలాఅవ సరమైనచర్యలుతీసుకోవాలని ఆయనతెలిపారు. ఆర్ఐ విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ కొండయ్య రెవెన్యూ సిబ్బంది, రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈస్ట్ నరసాపురంలో ఓటరు జాబితా పరిశీలన

### - ఫారం 6, 7, 8పై ప్రజలకు అవగాహన బొమ్మన ఓబిరెడ్డి

**సింగనమల ఆగస్టు 8 మనంన్యూస్** : సింగనమల మండలం ఈస్ట్ నరసాపురం గ్రామంలోని రచ్చబండ వద్ద గ్రామ ప్రజల సమక్షంలో నూతన డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై పరిశీలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్గా నియమితుడైన బొమ్మన ఓబి రెడ్డి నూతనంగా వచ్చిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల వివరాలను పరిశీలించి, గ్రామ ప్రజలతో కలిసి వెరిఫికేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాబితాలో మైగ్రేట్ అయిన ఓటర్లను గుర్తించడం, అర్హత కలిగిన కొత్త ఓటర్లను నమోదు చేయడం, అలాగే ఓటర్ల వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైన వారికి ఫారం-6, ఫారం-7, ఫారం-8 వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.కొత్త ఓటర్ల నమోదుకు ఫారం-6, ఓటరు జాబితా నుంచి పేరు తొలగింపు/అభ్యంతరాలకు ఫారం-7, ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలు లేదా చిరునామా మార్పులకు ఫారం-8 ఉపయోగించవచ్చని ప్రజలకు వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు లేదా వలస వెళ్లిన వారి వివరాలను నిబంధనల ప్రకారం సరిచేసే ప్రక్రియనుత్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ సెక్రటరీ ని, సంబంధిత బి ఎల్ ఓ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రజాసేవే ధ్యేయంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

**కళ్యాణదుర్గం టౌన్ ఆగస్టు 8 మనం న్యూస్** : అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి అండ 53 మంది బాధితులకు రూ.33.16 లక్షల చెక్కులు పంపిణీ వింత వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రూ.50 వేల ఆర్థిక సాయం ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముందుకు సాగుతున్నారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అనారోగ్య సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రజావేదికలో 53 మంది అనారోగ్య బాధితులకు మొత్తం రూ.33,16,801 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పంపిణీ చేశారు. బాధిత కుటుంబాల పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అధికంగా ఉన్నారని, అనారోగ్యం



తో ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.చిన్నారుల వైద్యానికి ఆర్థిక సాయం..వింత వ్యాధితో బాధపడుతున్న యస్విత శ్రీ, జైశ్విక శ్రీ అనే చిన్నారుల పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వారి వైద్య ఖర్చుల కోసం రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అభివృద్ధితో పాటుసంక్షేమానికి ప్రాధాన్యం... నియోజకవర్గఅభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు తాగునీరు, సాగునీరు, రహదారులు, మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా పేద కుటుంబాలు అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజల కష్టాల్లో అండగా.. ప్రజలు ఏ సమస్యతో తనను సంప్రదించినా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అమిలినేని పేర్కొన్నారు. ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడం, అవసరమైన సమయంలోవారికిఅండగానిలవడమే తన లక్ష్యమన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, మండల పార్టీ కన్వీనర్లు, మార్కెట్యార్డు చైర్మన్, డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేరెడ్డిపల్లిలో మురిసిన భక్తి సందడి...వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం

- జ్యోతుల వెలుగుల్లో.. రథోత్సవ శోభలో.. వేణుగోపాలుని దివ్య దర్శనం
- గోవింద నామస్మరణతో మార్మోగిన మేరెడ్డిపల్లి..భక్తుల కొంగు బంగారమై.. కొలువుదీరిన వేణుగోపాలుడు
- వేణుగోపాలుని సన్నిధికి సులువైన మార్గం.. మంత్రి సవితమ్మకు అర్చక బ్రాహ్మణులు కృతజ్ఞతలు




**గోరంట్ల ఆగస్టు 8 మనంన్యూస్** : గోరంట్ల మండలం మండలపల్లి పంచాయతీ పరిధిలోని మేరెడ్డిపల్లి గ్రామంలో శ్రీకృష్ణుడి దివ్య స్వరూపమైన శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవ వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసం రోహిణి నక్షత్రం సందర్భంగా తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఉత్సవాలకు గ్రామం భక్తజన సందోహంతో కళకళలాడింది.ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. స్థానిక అర్చకులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్చక బ్రాహ్మణుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి భక్తులు జ్యోతులతో తరలివచ్చి మేళతాళాల నడుమ జ్యోతుల మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.భక్తుల గోవింద నామ స్మరణ, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి రథాన్ని భక్తులు లాగడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం రథోత్సవం, గరుడోత్సవం కన్నులపండువగా నిర్వహించారు.



స్వామివారిని దర్శించుకునేందుకు మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండివిచ్చేసినఅర్చక బ్రాహ్మణులు మాట్లాడుతూ..మూడు తరాలుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక సంప్రదాయం మేరెడ్డిపల్లి శ్రీ వేణుగోపాల స్వామి తమ కుల ఆరాధ్య దైవమని, తమ తాతలు, తండ్రుల కాలం నుంచి ఆషాఢ మాసంలో మూడు రోజుల పాటు ఉత్సవాలను ఆనవాయితీగా నిర్వహిస్తూ వస్తున్నామని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్చక బ్రాహ్మణులు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో, స్థానిక అర్చకుల ఆధ్వర్యంలో ప్రతి ఏడాది స్వామివారి అభిషేకాలు, జ్యోతుల మహోత్సవం, రథోత్సవం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని చెప్పారు.గతంలో మేరెడ్డిపల్లి వేణుగోపాలస్వామి ఆలయానికి సరైన రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారమని అర్చక బ్రాహ్మణులు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తమ వాహనాలను పక్క గ్రామం వద్ద నిలిపి, అక్కడి నుంచి సుమారు రెండు కిలోమీటర్లు కాలినడకన ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకునే పరిస్థితి ఉండేదన్నారు.సంవత్సరానికి ఒకసారి స్వామివారి ఉత్సవాల సమయంలో మాత్రమే ఎంతో కష్టపడి ఆలయానికి వచ్చి పూజలు నిర్వహించుకునేవారమని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ దృష్టికి రహదారి సమస్యను తీసుకెళ్లగా, వెంటనే స్పందించి ఎర్రయ్యగారిపల్లి గ్రామం నుంచి వేణుగోపాలస్వామి ఆలయం వరకు తారు రోడ్డు వేయించారని వారు పేర్కొన్నారు.రహదారి సౌకర్యం ఏర్పడటంతో ప్రస్తుతం స్వామివారి దర్శనానికి మార్గం సుగమమైందని, గతంలో సంవత్సరానికి ఒకసారి మాత్రమే వచ్చే తాము



ఇప్పుడు ప్రతి నెలా ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకుంటున్నామని అర్చక బ్రాహ్మణులు ఆనందం వ్యక్తం చేశారు.తమ కుల ఆరాధ్య దైవమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి రహదారి సౌకర్యం కల్పించిన మంత్రి సవితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. శ్రీ వేణుగోపాలస్వామి ఆశీస్సులు మంత్రి సవితమ్మపై, ఆమె కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా ఉండాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థిస్తున్నామని అర్చక బ్రాహ్మణులు పేర్కొన్నారు. ఈ వేడుకలకు సుదూర ప్రాంతాలనుండివిచ్చేసిన స్వామి భక్తులకు మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు భక్తులకు అన్నదానం.. తీర్థప్రసాదాల పంపిణీ రథోత్సవానికి వచ్చిన భక్తుల కోసం అర్చక బ్రాహ్మణుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తి, సంప్రదాయం, సేవాభావం కలగలిసిన వేణుగోపాలస్వామి రథోత్సవ వేడుకలు మేరెడ్డిపల్లిలో ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పాయి.







## ఎయిర్‌టెల్ టవర్‌లో షార్ట్‌సర్క్యూట్

**– ఆగిన నెట్‌వర్క్.. ఇబ్బందుల్లో వినియోగదారులు**



**నల్లచెరువు, ఆగస్టు 08 (మనం న్యూస్):** నల్లచెరువు మండల కేంద్రంలోని యోగి వేమన ఆలయం వెనుక ఉన్న ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ టవర్‌లో శనివారం షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. టవర్ కింద భాగంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో సమీపంలో ఉన్న జొన్నకుల రాజశేఖర్‌కు చెందిన టమోటా పంటకు మంటలు అంటుకున్నాయి. మంటలు పంటలోకి వ్యాపించడంతో టమోటా మొక్కలు దగ్ధమై నష్టం వాటిల్లింది. ఈ ఘటనలో సుమారు రూ.30 వేల వరకు పంట నష్టం జరిగినట్లు బాధిత రైతు తెలిపారు. మంటలు మరింతగా వ్యాపించకుండా స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో ప్రమాదం మరింత విస్తరించకుండా నివారించారు. టవర్‌లో షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. టవర్‌లో మంటలు చెలరేగడంతో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సేవలకు అంతరాయం ఏర్పడింది. దీంతో నల్లచెరువు మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లోని వినియోగదారులు నెట్‌వర్క్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.

## చదువుకు చేయూత... విద్యార్థుల భవితకు బాట

**–కోరేవాండ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో**

**200 మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ**

**–తార్నాక వాసుల దాతృత్వానికి పాఠశాల అభినందనలు**




**గోరంట్ల, ఆగస్టు 8 మనం న్యూస్ :** ఒక మంచి పుస్తకం విద్యార్థి ఆలోచనలకు రెక్కలు తొడుగుతుంది... జ్ఞానాన్ని పంచే పుస్తకం భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. ఈ ఆలోచనతో సికింద్రాబాద్‌లోని తార్నాక ప్రాంతానికి చెందిన దాతలు గోరంట్ల మండలం లోని కోరేవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అండగా నిలిచారు. కాకినాడ ఇంజనీరింగ్ అలుమిని ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు. ట్రస్ట్ అందజేసిన పుస్తకాలను పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి నేతృత్వంలో విద్యార్థులకు అందజేశారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు, విద్యాభ్యాసానికి అవసరమైన పుస్తకాలను అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. దాతల సహకారంతో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన పుస్తకాలు అందాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై విద్యార్థినులకు అవగాహన

**–సైబర్ నేరాలు, పోక్సో చట్టం, మానవ అక్రమ రవాణాపై అవగాహన**

పుట్టపర్తి ఆగస్టు 8 మనం న్యూస్ : బాలికలు తమ హక్కులు, చట్టపరమైన రక్షణ, అత్యవసర సేవలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని పోలీసులు సూచించారు. మహిళలు, బాలికల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తతపై విద్యార్థినులకు అవగాహన కల్పించేందుకు పుట్టపర్తి మండలం జగరాజుపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం ఏహెచ్‌టీయూ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో సీఐ బొజ్జప్ప సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో), సైబర్ నేరాలు, వెట్టిచాకిరీ, మానవ అక్రమ రవాణా తదితర అంశాలపై విద్యార్థినులకు వివరించారు. ఆపద సమయంలో బాలికలు, మహిళలు ఎవరిని సంప్రదించాలి, పోలీసుల సహాయం ఎలా పొందాలి అనే విషయాలను సీఐ వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన 100, 112, 101, 181, 1098, 1073, 108, 1930 హెల్ప్‌లైన్ నంబర్ల గురించి విద్యార్థినులకు తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. ఏదైనా ఇబ్బంది లేదా వేధింపులు ఎదురైతే భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. బాలికలు తమ హక్కులు, చట్టపరమైన రక్షణ చర్యలు, అత్యవసర సేవలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సీఐ బొజ్జప్ప సూచించారు. సమస్యలను దాచిపెట్టకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు.



# గణేష్ వేడుకలను ప్రశాంతంగా, సోదరభావంతో నిర్వహించాలి

**- గొడవలకు దూరంగా ఉండాలి..**
**- జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్**





**హిందూపురం (మనం న్యూస్) 8 :** రానున్న గణేష్ ఉత్సవాలను ప్రజలందరూ కలిసికట్టుగా, ప్రశాంత వాతావరణంలో సోదరభావంతో నిర్వహించుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి గొడవలు, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, భక్తులు సంయమనం పాటించాలని కోరారు. హిందూపురంలో శనివారం సాయంత్రం నిర్వహించిన గణేష్ ఉత్సవాల అవగాహన కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన భద్రతా చర్యలను నిర్వాహకులకు వివరించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులు, శబ్ద నియంత్రణ తదితర అంశాల్లో పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

**పలనీ నగర్, ఇంద్రనగర్ కాలనీల్లో ఎస్పీ పర్యటన**

అనంతరం ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్ తో కలిసి హిందూపురంలోని పలనీ నగర్, ఇంద్రనగర్ కాలనీల్లో పర్యటించారు. స్థానికులతో నేరుగా మమేకమై వారి జీవన పరిస్థితులు, కుటుంబ సమస్యలు, పిల్లల చదువులు, స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. ప్రత్యేకంగా కాలనీల్లో నివసిస్తున్న తమిళీయులను ఎస్పీ తమిళ భాషలో ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. “మీ సమస్యలను నేరుగా నా దృష్టికి తీసుకురండి.. పోలీస్ శాఖ అండగా ఉంటుంది” అంటూ వారికి భరోసా కల్పించారు. కాలనీల్లో ఆకతాయిల వేధింపులు, రాత్రివేళల్లో మద్యం సేవించి ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తున్నారా? అనే అంశాలపై కూడా స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రశాంతంగా, భద్రంగా జీవించేలా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, చిన్నచిన్న విషయాలకు గొడవలకు వెళ్లకుండా సంయమనం పాటించాలని ఎస్పీ సూచించారు. ప్రజల సహకారంతో శాంతిభద్రతలను మరింత సమర్థవంతంగా కాపాడగలమని తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు భద్రతపై భరోసా కల్పించిన ఎస్పీ పర్యటనపై స్థానికులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్, సీఐలు అబ్దుల్ కరీం, రాజగోపాల్ నాయుడు, జనార్ధన్, ఆంజనేయులు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## పంటపొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



**పెద్దవడుగూరు ఆగస్టు 8 మనం న్యూస్ :** పెద్దవడుగూరు మండల పరిధిలోని గ్రామాల పంట పొలాలను పరిశీలిస్తూ రైతులకు పలు సూచనలు సూచిస్తున్న. వ్యవసాయ. శాస్త్రవేత్తలు. శనివారం మండలం పరిధిలోని. మిడుతూరు గ్రామం పంట పొలాలు లో. వ్యవసాయ శాస్త్రవేత్తలు. పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు శాస్త్ర వేత్తలు. మాట్లాడుతూ. ఎల్‌నినో. ప్రభావం తీవ్రత కారణంగా. రైతులు వేరుశనగ పత్తి పంటలు కాకుండా. ఎల్ నీనో. ప్రభావాన్ని అధిగమించి తట్టుకో గలిగే అంటే ప్రకృతి వ్యవసాయం. కంది ఆముదం అనుములు అలసందలు గోరుచిక్కుడు సజ్జలు. జొన్నలు అటువంటి బయోడైవర్సిటీ పంటలు పెట్టడం వలన రైతులకు లాభాలు వస్తాయని మంచి దిగుబడి వస్తుందని రైతులకు అవగాహన సలహాలు సూచనలు సూచించారు . ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ నవీన్ ఎస్పీ ఎం.యూ చక్రవర్తి. మండల ఏవో మునికృష్ణ పెద్దవడుగూరు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## కసముద్రంలో బిజెపి జెండా ఆవిష్కరణ



**అమడగూరు 8 మనం న్యూస్ :** మండలంకసముద్రం గ్రామపంచాయతీ కసముద్రం గ్రామంలో బిజెపి మండల నాయకులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ప్రజల మధ్యన సుఖసంతోషాల ఆనందాలతో జండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపిజిల్లా సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు బిజెపి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జయచంద్ర రెడ్డి హాజరు కావడం అదేవిధంగా బిజెపి సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా బూత్ కమిటీ 26 శక్తికమిటీలు 8 ఉన్నాయి ఈ కమిటీలు బలోపేతం కావడానికి గ్రామ స్థాయిలో బిజెపి నాయకత్వం ఎంతో ప్రాధాన్యత ప్రజల మధ్యలో బిజెపి నాయకులు గానీ కార్యకర్తలు గాని ప్రజలతో మమేకమై వారికిఉన్న ఏవైతే ఇబ్బందులు ఉన్నాయో అవి మనము వాళ్ళ మధ్యలో ఉండి తెలుసుకొని పరిష్కరించే మార్గంలో వెళితే మనం మనతో జీవితంలో ఎప్పుడు మర్చిపోరు బిజెపి నాయకులు ఎంతో మేలు చేశారని చెరగని ముద్ర వారి మనసులో వేసుకుంటారు అలాంటి నాయకత్వం మన బీజేపీ దే ఏ పార్టీకి ఇలాంటి సిద్ధాంతాలు లేవు కావున బిజెపి మనకు ఇచ్చిన అవకాశాన్ని ప్రజలకు న్యాయం చేసే విధంగా ఉండాలని మన స్వార్థం కోసం ఎప్పుడూ మన పదవులు ఉపయోగించరాదని మేకల శ్రీనివాసులు తెలియజేశారు బిజెపి మండల అధ్యక్షులు రామిశెట్టి వేమనారాయణ మాట్లాడుతూ బీజేపీ లో పదవులు కాదు ముఖ్యం ప్రజల సమస్యలు పరిష్కరించే మార్గంగా నాయకులు వెళ్తే ఆ వంతు అవే పదవులు వస్తాయని పార్టీ గుర్తిస్తాదని ప్రజల్లో మనము వారి సమస్యల పైన గ్రామాల్లోకి వెళితే వారు కూడా మనలో అన్నదమ్ములు అక్క తమ్ముళ్లు బావ అన్న అనుబంధం లాగ గ్రామాల్లో సంతోష్కరమైన వాతావరణాన్ని మనము ప్రజలకు ఇచ్చినప్పుడు ప్రజలే మన పదవులు గురించి ఆలోచిస్తారు అప్పుడే నాయకత్వం బలపడుతుందని ఆమడగూరు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి జయచంద్ర రెడ్డి బిజెపి మండల సీనియర్ నాయకులు సుబ్బిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి తిరుపాలు తిప్పన్న ఆంజనేయులు విశ్వంధ పరిషత్ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం లీలావతి ఆర్‌ఎంపీ డాక్టర్ లక్ష్మీనారాయణ గంగులప్ప వెల్డింగ్ శేఖర్ ఉత్తప్ప మండల నాయకులు కార్యకర్తలు. బిజెపి మహిళలు నాయకురాలు. కార్యకర్తలు. పాల్గొన్నారు.




## సిమ్స్ఆధ్వర్యంలో స్నేహపూర్వక టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్

**- పాల్గొన్న సిమ్స్ హాస్పిటల్ ఎండి నిస్సార్ యాసిన్ ఖాన్**

**కదిరి, అగస్ట్08మనంన్యూస్:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సంద ర్భంగా ఎన్ వై పి ఎస్ ఎన్ వ్యవస్థాపక చైర్మన్ మరియు సిమ్స్ హాస్పిటల్ ఎండి నిసార్ యాసిన్ ఖాన్ సౌజన్యంతో జిల్లా స్థాయి టీచర్స్ గవర్నమెంట్ ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటి మ్యాచ్ లో నల్లచెరువు జట్టుపై నంబులపులకుంట-2 జట్టు విజయం సాధించింది ఇందులో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గండికోట సీనుకు లభించింది. రెండో మ్యాచ్ ఒడిసి జట్టు పై ధర్మవరం జట్టు విజయం సాధించింది. ఇందులో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రాముకు లభించింది. మూడో మ్యాచ్లో గాండ్లపెంట జట్టు పై ముదిగుబ్బ జట్టు విజయం సాధించింది. ఇందులో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కుళ్ళయప్ప కు లభించింది. నాలుగో మ్యాచ్లో అమడగూరు జట్టుపై నంబులపులకుంటా- 1 జట్టు విజయం సాధించింది. ఇందులో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ యోగేంద్ర కు లభించింది. అవార్డులను నిసార్ యాసిన్ ఖాన్,వై ఎస్ ఆర్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంషిద్, యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి, నల్లమాడ మండల విద్యాశాఖ అధికారి 1 యుగంధర్ రెడ్డి,రిటైర్డ్ హెడ్మాస్టర్ ఖాదర్ వలీ వీరందరికీ ట్రోఫీలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రుద్రం రెడ్డి, శ్రీనివాసులు, అశ్వర్థ, ఆజం, రబ్బాని, ముబారక్, లక్ష్మీ నారాయణ రెడ్డి తో పాటు వివిధ సంఘాల యూనియన్ నాయకులు గంగాధర్ రెడ్డి,హరి ప్రసాద్, టీచర్లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో మెగా డిఎస్సీ కాదు దగా డీఎస్సీ






**హిందూపురం (మనం న్యూస్) ఆగస్టు 8:** హిందూపురం నియోజకవర్గం పరిధిలో చిలమత్తూరు మండల కేంద్రంలో 3 వ రోజు శనివారం రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంలో మెగా డిఎస్సీ కాదు -- కాస్తా దగా డీఎస్సీగా మారిన నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. చిలమత్తూరు మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ టీఎన్. దీపికావేణురెడ్డి ఆధ్వర్యంలో 3 వ రోజు రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి -- రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి సీనియర్ నాయకులు వేణురెడ్డి , ఏపీపీ పురుషోత్తం రెడ్డి, జోనల్ బూత్ కమిటీ సభ్యులు సురేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుమతి రెడ్డి మాట్లాడుతూ డిఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని, మెగా డిఎస్సీ పేరుతో జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం సరిదిద్దాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## సీడ్‌బాల్స్‌తో పచ్చదనం పెంపునకు శ్రీకారం...

**- 2 లక్షల విత్తన బంతులు చల్లిన.... ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సి గౌతమి**

**శింగనమల ఆగస్టు 8 మనం న్యూస్ :** శింగనమలమండలంలోని సలకం చెరువు గ్రామ పరిసర ప్రాంతాలు, పల్లకొండ సర్వే నంబర్ 30/319, ఉరకొండ, ఇరువెందలకాంత చెరువు ప్రాంతాల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో భారీగా సీడ్‌బాల్స్ చల్లే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2 లక్షల సీడ్‌బాల్స్‌ను ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా చల్లారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సి గౌతమి అన్నారు ఈ సందర్భంగా ఫారెస్ట్ శిక్షణ ఆఫీసర్ సి గౌతమి మాట్లాడుతూ సింగనమల మండలం సలకం చెరువు గ్రామ ఊరకొండ పరిసర ప్రాంతాలలో సీతాఫలం, రావి, జివ్వి, చింత, వెలగ, కానుగ, వేప తదితర వివిధ రకాల వృక్ష జాతులకు చెందిన విత్తనాలతో తయారు చేసిన సీడ్‌బాల్స్‌ను అటవీ ప్రాంతాలు, ఖాళీ ప్రదేశాల్లో చల్లారు. వర్షాకాలంలో విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా అభివృద్ధి చెందేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అడవుల విస్తీర్ణాన్ని పెంచడం, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటమే సీడ్‌బాల్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. స్థానిక పరిస్థితులకు అనుకూలమైన వివిధ వృక్ష జాతులను పెంచడం ద్వారా భవిష్యత్‌లో పచ్చదనం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కేశవరాజు ఉపాధి కూలీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## సంతెబిదునుర్‌లో కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై ప్రజలకు అవగాహన

**హిందూపురం(మనం న్యూస్) 8:** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు సంతెబిదునుర్ గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాలను తెలుసుకోవడంతో పాటు, గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల వివరాలను సేకరించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, గ్రామ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలపై నాయకులు వివరించారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏలు శ్రీనివాస్, బాలాజీ, హిందూపురం రూరల్ మండల కన్వీనర్ హెచ్.ఎన్. రాము, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆశ్వత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్



వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఎం. ఆనంద్ కుమార్తో పాటు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం పై రైతులకు శిక్షణ కార్యక్రమం

**- కార్యక్రమంలో పాల్గొనన్న అగ్రికల్చర్ అధికారులు**

**కదిరి, అగస్టు 08 మనంన్యూస్:** కదిరి మండలం వ్యవసాయ పరిశోధన స్థానం కదిరి సిబ్బంది ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ బి వి భాస్కర్ రెడ్డి ఎం శ్రీనివాస చారి డి అనిత, ఏఎన్ జీ ఆర్ యు యూనివర్సిటీ తరుపున డా॥ సంపత్ కుమార్ డైరెక్టర్, మరియు వ్యవసాయ శాఖ అధికారులు సనావుల్లాఏ డి ఏ ,బి శ్రీహరి నాయక్ ఎం ఈ వివో , కదిరి వారు అవగాహన కార్యక్రమము కదరి మండలంలో పట్నం రైతుసేవ కేంద్రంలో శనివారం నిర్వహించడం జరిగింది. ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల్లో రైతులు అనుసరించాల్సిన శాస్త్రీయ సాగు విధానాలు డ్రైలాండ్ టెక్నాలజీలు వర్షాభావ పరిస్థితులలో పంటల సాగు నిర్వాహణ పద్ధతులను రైతులకు వివరించారు. రైతుల పొలాల్లో మొక్కజొన్న, వేరుశనగ పంటను పరిశీలించి అందులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు సూచనలు మరియు సలహాలు అందజేశారు. మొక్క జొన్నలో జింక్ లోపం చిలేటెడ్ జింక్ 500 గ్రాములు ఎకరాకు పిచికారీ చేసుకోవలెను. దీని నివారణకు బెట్ట పరిస్థితులలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరుగుతుంది కాబట్టి వాటి నివారణ పై శ్రద్ధ వహించాలి అని సూచించారు. పట్నం పీఎండిఎస్ పద్ధతిలో వేసిన రైతు పొలాలను శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, మండలం లోని 6 ాఖ స్టాఫ్ తో పంటను వీక్షించారు. ఆగస్ట్, సెప్టెంబర్ లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయడం అవసరం. దీనికి



అనుసరించాల్సిన ముఖ్యమైన చర్యలు ఇవి. 1. తక్కువ వ్యవధిలో పండే మరియు బెట్టును తట్టుకొని పంట రకాలను ఎంపిక చేసుకోవాలి ఉదాహరణకు కొర్రలో గరుడా రకము 60 రోజుల్లో కోతకు వస్తుంది మరియు బెట్టను తట్టుకుంటుంది.
2. తక్కువ వర్ష భావ పరిస్థితుల్లో వేరుశనగ పంటకు ప్రత్యామ్నాయ పంటలుగా సజ్జా, కొర్ర ఉలవలు, పెసర వంటి పంటలను సాగు చేసుకోవచ్చు. 3. ప్రస్తుతం వేరుశనగ పంటకు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితుల్లో పంటపై కరువు ప్రభావాన్ని తగ్గించి మొక్కల ఎదుగుదల , దిగుబడిని మెరుగుపరచడానికి ఆకులపై ఒక శాతం కే ఎన్ 04లేదా19-19-19 నీటిలో కరిగే ఎరువు 10 గ్రాములు ఒక లీటర్ నీటికి పోషక ద్రావణాలలో ఏదైనా ఒకదానిని పిచికారి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమానికి ఆర్ ఎస్ కే పట్నం స్టాఫ్, అతియా ఎప్ పి జశీ నుండి నళిని, వర్షిత , ఏపీసీఎన్ ఎప్ స్టాప్ , పట్నం రైతులు అందరు హాజరయ్యారు.

## మెగా డీఎస్సీపై నిరాధార ఆరోపణలు చేయొద్దు

**- టీడీపీ తెలుగు యువత**



**హిందూపురం (మనం న్యూస్) :** 2025లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టిందని హిందూపురం నియోజకవర్గ టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు మంజునాథ్ అన్నారు. డీఎస్సీపై కొంతమంది చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించి, నియామక ప్రక్రియను పూర్తి చేసిందన్నారు. అయితే కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం డీఎస్సీపై అనుమానాలు వ్యక్తం చేస్తూ నిరుద్యోగుల్లో గందరగోళం సృష్టించడం సరికాదన్నారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న వారు ఆధారాలు ఉంటే అధికారులకు సమర్పించాలని మంజునాథ్ సూచించారు. ఆధారాలు లేకుండా అభ్యర్థుల భవిష్యత్తుపై అనుమానాలు కలిగించడం తగదన్నారు. హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ నాయకులు డీఎస్సీపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.



## ర్యాపిడోను హిందూపురంలో రద్దు చేయాలి

**హిందూపురం (మనం న్యూస్) 8.:** పట్టణంలో ర్యాపిడో సేవలను రద్దు చేయాలని ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. హిందూపురం రైల్వే స్టేషన్ వద్ద ఆటో యూనియన్ తాలూకా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు బండి ఆనంద్ రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, జిల్లా కోశాధికారి డి. బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు ఫైనాన్స్ ద్వారా ఆటోలు తీసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. ర్యాపిడో వంటి ఆన్‌లైన్ రవాణా సేవల కారణంగా ఆటో డ్రైవర్ల జీవనోపాధిపై ప్రభావం పడుతోందని అన్నారు. అందువల్ల ర్యాపిడోను హిందూపురంలో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ర్యాపిడో, ఓలా, ఉబర్ వంటి ఆన్‌లైన్ రవాణా సంస్థలు నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యపై మంగళవారం ఆర్అండ్‌బీ బంగ్లా నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు.
ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం, అధికారులు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు.

# యాదవులకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీలకే మద్దతు

## - జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ యాదవ్



గుత్తి , ఆగస్టు 8: ( మనం న్యూస్ ): యాదవులను గుర్తించి పదవులు, రాజకీయ సీట్ల కేటాయింపులో తగిన ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ పార్టీలకే తమ మద్దతు ఉంటుందని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ యాదవ్ స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయం వద్ద శనివారం నియోజకవర్గ యాదవ సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ అధ్యక్షుడు బంగి ఉమాశంకర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అఖిల భారత యాదవ సంఘం జాతీయ కార్యదర్శి రాజశేఖర్ యాదవ్, జిల్లా గౌరవాధ్యక్షుడు నారాయణస్వామి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గోపాల్ యాదవ్, ఆవుల మనోహర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజు యాదవ్, పరేశప్ప యాదవ్, కార్యదర్శి మేకల శ్రీనివాసులు యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అశ్వర్థ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి జైపాల్ యాదవ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ తదితరులు హాజరయ్యారు. నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ యాదవ్ తొలిసారి రాయదుర్గం రావడంతో సంఘ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్, రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల సమస్యలను జిల్లా కమిటీ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. యాదవులంతా ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యాదవ సమాజం సంఖ్యాపరంగా బలంగా ఉన్నప్పటికీ జిల్లాలో రాజకీయంగా ఆశించిన స్థాయిలో ప్రాతినిధ్యం సాధించలేకపోతున్నామని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల్లో యాదవులు క్రియాశీలకంగా పనిచేస్తున్నారని, రాజకీయ పార్టీల కోసం పనిచేసే విధంగానే సమాజ అభివృద్ధి కోసం కూడా ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలు తదితర రంగాల్లో యాదవులు ముందుకు రావడానికి సంఘం ఒక వేదికగా పనిచేయాలని సూచించారు. యాదవ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి గొర్రెలు, మేకల పెంపకం, పశుపోషణ కోసం రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించి యాదవులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.ప్రతి నియోజకవర్గానికి రిజర్వేషన్ల ప్రాతిపదికన ఒక జడ్పీటీసీ, ఒక ఎంపీపీతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లాలో ఒక మేయర్, ఒక మున్సిపల్ చైర్మన్, రాయదుర్గం మార్కెట్ యార్డు చైర్మన్ పదవులను యాదవులకు కేటాయించాలని ప్రధాన రాజకీయ పార్టీల అధ్యక్షులను కోరారు. యాదవ సంఘాన్ని జిల్లా వ్యాప్తంగా గ్రామగ్రామాన విస్తరించి బలోపేతం చేస్తామని రామకృష్ణ యాదవ్ తెలిపారు. యాదవుల ఐక్యతను చాటేందుకు రాబోయే రోజుల్లో జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించి సంఘం సత్తాను చాటుతామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తిమ్మరాజు, రామస్వామి, బంగి గోపి, ఏటూరి రాజు, ప్రసాద్, శ్రీలక్ష్మి, కేడిమి బాబు, మల్లికార్జున, నాగరాజు, మండలాల నాయకులు వెంకటేషులు, క్యాతన్న, వీరన్న, తిమ్మారెడ్డి, శ్రీపతి, రామాంజనేయులు, రామకృష్ణ, సొసైటీ నాగరాజు, మల్లికార్జున, సురేష్, ప్రశాంత్ యాదవ్, బంగి రమేష్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గోరంట్లలో మూడు ఆవుల చోరీ..

## - రూ.3.30 లక్షల నష్టం

### -షెడ్డు వద్ద కట్టేసిన ఆరు ఆవుల్లో... రాత్రికి రాత్రే మూడు ఆవులు మాయం..

గోరంట్ల ఆగస్టు 8 మనం న్యూస్ : గోరంట్ల పంచాయతీ పరిధిలో మూడు ఆవులు చోరీకి గురైన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. గోరంట్ల--పుట్టపర్తి ప్రధాన రహదారి సమీపంలోని గొర్ల షెడ్డు వద్ద గుమ్మయ్యగారిపల్లికి చెందిన కురుబ పవాడప్ప కుమారుడు కురుబ చైతన్యకుమార్ ఆవులను పెంచుకుంటున్నాడు. మొత్తం ఆరు ఆవుల్లో మూడు ఆవులు శుక్రవారం రాత్రి కనిపించకుండా పోయినట్లు ఆయన తెలిపారు. చైతన్యకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చోరీకి గురైన మూడు ఆవుల్లో ఒక ఆవును రూ.1.30 లక్షలకు, మరో ఆవును రూ.1.20 లక్షలకు, ఇంకొక ఆవును రూ.80 వేలకు కొనుగోలు చేసినట్లు చెప్పారు. మొత్తం మూడు ఆవుల విలువ సుమారు రూ.3.30 లక్షలు ఉంటుందని తెలిపారు. శుక్రవారం రాత్రి షెడ్డు వద్ద ఆవులను కట్టేసి ఉంచినట్లు, శనివారం పరిశీలించగా మూడు ఆవులు కనిపించలేదని బాధితుడు వాపోయాడు. గుర్తుతెలియని వ్యక్తులు ఆవులను అపహరించి ఉంటారని అనుమానం వ్యక్తం చేశాడు. ఎంతో కష్టపడి కొనుగోలు చేసి పెంచుకుంటున్న ఆవులు చోరీకి గురికావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఇదిలా ఉండగా గోరంట్ల మండల పరిధిలో పలు రకాల చోరీ ఘటనలు చోటుచేసుకున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. తాజాగా పశువుల షెడ్డు వద్ద మూడు ఆవులు చోరీకి గురికావడంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రాత్రి వేళల్లో ప్రధాన రహదారులు, గ్రామ శివార్లు, పశువుల షెడ్ల వద్ద పోలీసుల నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు. పశువుల చోరీలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, చోరీకి గురైన ఆవులను తిరిగి బాధితుడికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతకు పదును.. పరిశోధనా నైపుణ్యాలకు శిక్షణ



పుట్టపర్తి ఆగస్టు 8 మనం న్యూస్ : విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, అకాడమిక్ రచనా సామర్థ్యాలను పెంపొందించేందుకు సంస్కృతి స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో రెండు రోజుల 'రిసెర్చ్ కమ్యూనికేషన్ మాస్టర్‌క్లాస్' నిర్వహించారు. బీబీఏ, ఎంబీఏ విద్యార్థులకు పరిశోధనా విధానాలు, శాస్త్రీయ రచన, పరిశోధన ఫలితాల సమర్థవంతమైన సమాచార ప్రసారం, పరిశోధనా పత్రాల ప్రచురణ వ్యూహాలపై నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ అందించారు.చెన్నైలోని శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎ. పూమగల్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని విద్యార్థులకు పరిశోధనకు సంబంధించిన కీలక అంశాలపై అవగాహన కల్పించారు. పరిశోధనా సమస్యలను గుర్తించడం, శాస్త్రీయంగా పరిశోధనా పత్రాలను రూపొందించడం, ప్లేజియారిజాన్ని నివారించడం, సరైన జర్నల్స్‌ను ఎంపిక చేసుకోవడం, పరిశోధన ఫలితాలను స్పష్టంగా ప్రెజెంట్ చేయడం వంటి అంశాలపై ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు.ఈ మాస్టర్‌క్లాస్ ద్వారా విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, విమర్శనాత్మక దృక్పథం, అకాడమిక్ రచనా నైపుణ్యాలు మరింత మెరుగుపడ్డాయని నిర్వాహకులు తెలిపారు. ఉన్నత విద్య, పరిశ్రమ అవసరాలు, భవిష్యత్ పరిశోధనా అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యమన్నారు. సంస్థలో పరిశోధనా సంస్కృతిని బలోపేతం చేస్తూ ఇటువంటి నాణ్యమైన శిక్షణా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

# చిరుధాన్యాల పంటలపై రైతుల అవగాహన సదస్సు...



కుందుర్పి ఆగస్టు 8 మనం న్యూస్ : కుందుర్పిలో కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కార్యాలయంలో చిరుధాన్యాల పంటల సాగుపై రైతులకు శనివారం అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సీఈఓ డా. డి.ఎం. నరసింహ మూర్తి అధ్యక్షత వహించారు. భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐసిఎఆర్, ఐయం,యం,ఆర్, రాజేంద్రనగర్, హైదరాబాద్ వారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. మన ప్రాంతంలో ప్రధానంగా సాగు చేస్తున్న రాగి, జొన్న, సజ్జ, కొర్రలు తదితర చిరుధాన్య పంటల సాగు పద్ధతులు, వాటి ప్రయోజనాలు, రైతులకు కలిగే ఆర్థిక లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. సుమారు 3 టన్నుల చిరుధాన్య విత్తనాలను కుసుమ గిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ప్రతినిధి ఈ కార్యక్రమానికి రాజేశ్వరి మేడం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె రైతులతో నేరుగా మాట్లాడి, మన ప్రాంతంలో సాగు చేస్తున్న ముఖ్యంగా రాగి పంట గురించి వివరాలను తెలుసుకున్నారు. అలాగే రైతులకు ఆ సంస్థ తరపున ఎలాంటి సహాయం అవసరమో వారితో చర్చించారు. మండల వ్యవసాయ అధికారి ,విజయ్ కుమార్ చిరుధాన్యాల సాగు విధానాలు, వాటి ఆరోగ్య మరియు ఆర్థిక ప్రయోజనాలు, రైతులకు కలిగే లాభాల గురించి వివరించారు.ఈ సందర్భంగా రైతులు చిరుధాన్యాల సాగులో ఎదుర్కొంటున్న సమస్యలను, భవిష్యత్తులో అవసరమైన సహాయాన్ని అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కుసుమగిరి రైతు సంఘం సభ్యులు లక్ష్మీ మూర్తి , నాగేంద్రప్ప , ఫీల్డ్ అసిస్టెంట్లు ,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.


# ఆపదలోఉన్న అభాగ్యులను ఆదుకొనే ఆపద్బాంధవుడే అమిలినేని

- మనసున్న మారాజు మన ఎమ్మెల్యే సురేంద్ర బాబు
- చిన్నారుల వైద్యచికిత్స కోసం రూ.50వేలు ఆర్థిక సాయం
- వింత వ్యాధితో బాధపడుతున్న కవల పిల్లల బాధకారం.
- మహిళకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ




కుందుర్పి ఆగస్టు 8 ,మనం న్యూస్ : ఆపదలో ఉన్న అభాగ్యులను ఆదుకొనే ఆపద్బాంధవుడే , ఎమ్మెల్యే, అమిలినేని సురేంద్రబాబుని అంజనేయులు కుమార్తె ఆ మహిళ అభివర్ణించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కుందుర్పి గ్రామానికి చెందిన టీడీపీ కరుడు గట్టిన కార్యకర్త స్వర్గీయ కురుబ, అంజినేయులు వారి కుమార్తెకును చేపల పత్తి గ్రామానికి ఇచ్చి వివాహం చేశారు. ఆమెకు కవల పిల్లలు ఇద్దరు సంతానం కలరు. వారు ఇద్దరు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మన కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే , అమిలినేని సురేంద్ర బాబు వెంటనే స్పందించారు. ఆయన శనివారం కవులు పిల్లలైనా ఎస్విత శ్రీ, జై సీత శ్రీ లుకు విరి తలతలికి వైద్య ఖర్చులకోసం ఎమ్మెల్యే 50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని ఆర్థిక వితరణ ఉదార స్వభావాన్ని మనసున్న వ్యక్తిగా చాటుకున్నారు.ఆయన సంబంధిత డాక్టర్లతో మాట్లాడి వైద్య పరీక్షలకు రూ,50,000లును ఆర్థిక సహాయం అందజేశారు. ఉచితంగా ఆపరేషన్ చేయించేందుకు కూడా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కొద్ది నెలల క్రితమే తండ్రి అంజినేయులు అనారోగ్యంతో మరణించారు. శనివారం ఆ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను ఎమ్మెల్యే వారి చేతుల మీదుగా కుటుంబ సభ్యులు అందుకున్నారు. పిల్లలు ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ఆకాంక్షించారు. ఇద్దరు పిల్లలు వింత వ్యాధితో బాధపడుతున్నారని చెప్పారు. మెరుగైన వైద్య చికిత్స కోసం విజయవాడ ఎయిమ్స్ చికిత్సకు తరలిస్తున్నారు. పిల్లలిద్దరూ ఆహారం తింటున్నారని వీరిద్దరూ లావు అయ్యారని పేర్కొన్నారు. గతంలో ఈ పిల్లలను బెంగళూరు సైంట్ జాన్ ,ఆర్ డి టి ఆస్పత్రుల్లో చికిత్స చేయించిన నయనం కాలేదు అన్నారు. అనారోగ్యమునకు పిల్లలిద్దరూ గురి కావడం చాలా బాధాకరమని అన్నారు. ఈ విషయాన్ని మంత్రివారి దృష్టి తీసుకెళ్లి మెరుగైన వైద్య చికిత్స చేయించడానికి తాను సిఫారసు చేస్తానని అని తెలిపారు. ఈ మానవీయ సహాయానికి కుటుంబ సభ్యులు మరియు కుందుర్పి గ్రామ ప్రజలు ,ఎమ్మెల్యే సురేంద్ర బాబు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కుందుర్పి గ్రామం - స్వర్గీయ కురుబ, ఆంజినేయులు వారి కుటుంబానికి ఎమ్మెల్యే అండగా నిలిచారు. కష్టాలలో వున్న వారిని మనసు మారాజు ఆర్థిక పరంగా అందుకోవడం పట్ల బాధితురాలు మహిళ లకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

# డీఎస్సీ ఉపాధ్యాయుల విజయాన్ని కించపరిస్తే చూస్తూ ఊరుకోం



- జగన్ వ్యాఖ్యలు నిరుద్యోగ యువతను అవమానించడమే - బికర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద ఉపాధ్యాయుల నిరసనకు సంపూర్ణ సంఘీభావం
- టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్

**కదిరిరూరల్ ఆగస్టు 8 మనంన్యూస్ :** సంవత్సరాల తరబడి కష్టపడి చదివి, పోటీ పరీక్షల్లో తమ సత్తా చాటి డీఎస్సీ-2025 ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన యువత విజయాన్ని రాజకీయ అక్కసుతో కించపరిచే ప్రయత్నం చేస్తే తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదని కదిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ శనివారం ఎన్నికల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా కేంద్రంలోని కొండారెడ్డి బురుజు వద్ద డీఎస్సీ ఉపాధ్యాయులు చేస్తున్న నిరసన వైఎస్సార్‌సీపీ నేతల వ్యాఖ్యలకు గట్టి సమాధానం అని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న వ్యక్తులను విరమించు కోవాలని ఆయన తెలిపారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగం పొందినారని ఈ ఉద్యోగం రాజకీయ నాయకుల దయతో ఇచ్చే పదవి కాదన్నారు. యువత చెమటతో, కన్నీటితో, ఏళ్ల తరబడి చేసిన కష్టంతో సాధించుకున్న విజయమని. ఆ విజయాన్ని ప్రశ్నించే ముందు ఒక్కసారి ఆ నిరుద్యోగ యువతపడిన కష్టాన్ని గుర్తు చేసుకోండిని, ఆయన తెలిపారు. ఐదేళ్ల చదివిన యువతను ఐదు నిమిషాల రాజకీయంతో అవమానిస్తారా, అంటూ ఆయన తీవ్రంగా ఖండించారు. డీఎస్సీ ఉద్యోగం కోసం అభ్యర్థులు సంవత్సరాల తరబడి చదివారని, కోచింగ్‌లు తీసుకున్నారని, ఉద్యోగం వస్తుందో రాదో తెలియక ఎన్నో ఒత్తిళ్లను ఎదుర్కొన్నారని ఆయన అన్నారు.ఒక అభ్యర్థి విజయం వెనుక అతని తల్లిదండ్రుల త్యాగం ఉంటుంది. కుటుంబ సభ్యుల ఆశ ఉంటుంది. ఎన్నో నిద్రలేని రాత్రులు ఉంటాయి.అలాంటివిజయాన్ని రాజకీయ విమర్శల కోసం కించపరచడం అంటే కేవలం ఒక అభ్యర్థిని కాదు, రాష్ట్రంలోని లక్షలాది నిరుద్యోగ యువతను అవమానించినట్లే, అని అన్నారు. ఉద్యోగం ఇవ్వలేకపోయిన వారు,ఉద్యోగం సాధించిన వారిని ప్రశ్నిస్తారా, అంటూ ఆయన విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూసిందని, డీఎస్సీ కోసం ఆశగా ఎదురుచూసిన అభ్యర్థుల ఆశలు నెరవేరలేదని తెలిపారు.మీ పాలనలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం యువత రోడ్లపై తిరిగింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాలు ఇస్తే మాత్రం ఆ ఉద్యోగాలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది మీ రాజకీయ అక్కసు తప్ప మరొకటి కాద ని ఆయన మండిపడ్డారు.యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని పాలన ఒక వైపు.. ఉద్యోగాలు సాధించిన యువతను అభినందించే పాలన మరో వైపు. ఈ రెండింటి మధ్య తేడాను రాష్ట్ర ప్రజలు ఇప్పటికే గమనించారని అన్నారు.సిఫారసుతో కాకుండా వారి సామర్థ్యంతో ఉద్యోగం పొందినట్లు ఆయన తెలిపారు.డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులువెవరి సిఫారసుతోనో, ఎవరి దయతోనో ఉద్యోగాలు పొందలేదని ఆయన స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల చేతిలోఉన్నది రాజకీయ నాయకుడి సిఫారసు కాదు పుస్తకమని ,వారి వెనుక ఉన్నది డబ్బు బలం కాదు, తల్లి దండ్రుల ఆశీర్వాదం. వారి ఆయుధం రాజకీయ పలుకుబడి కాదు. వారి ప్రతిభ. అందుకే వారి విజయాన్ని అవమానించే హక్కు ఎవరికీ లేదుఅని అన్నారు.నారా లోకేష్‌ను చూసి నేర్చుకోవాలి. యువతకు ఉద్యోగాలు కల్పించాలనేలక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి నాయకులు రాజకీయ విమర్శలు చేయడం కంటే యువతకు ఎలా ఉద్యోగాలు ఇవ్వాలి, విద్యా వ్యవస్థను ఎలా బలోపేతం చేయాలి, అనే విషయాలను నారా లోకేష్‌ను చూసి నేర్చు కోవాలని ఆయన హితోపలికారు. రాజకీయాల్లో పదవులు మాత్రమే కాదు,బాధ్యత కూడా ఉంటుందని తెలుసుకోవాల న్నారు. ఉపాధ్యాయుల ఆవేదనకు టీడీపీ అండగాఉంటుందని,కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద తమ న్యాయమైన ఆవేదనను వ్యక్తం చేస్తున్న డీఎస్సీ ఉపాధ్యాయులకు కదిరి పట్టణ తెలుగు దేశం పార్టీ తరపున సంపూర్ణ సంఘీభావం ప్రకటి స్తున్నామని డైమండ్ ఇర్ఫాన్ తెలిపారు. డీఎస్సీ ఉపాధ్యాయుల విజయాన్ని అవమానిస్తే సహించేది లేదని. కష్టపడి సాధించిన ఉద్యోగాన్ని ఎవరైనా రాజకీయ వివాదంగా మార్చాలని చూస్తే వారి వెనుక ఉన్న లక్షలాది యువత తెలుగు దేశం పార్టీ అండగా నిలుస్తుంది అని స్పష్టం చేశారు.డీఎస్సీ-2025లో ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి కదిరి పట్టణ తెలుగుదేశంపార్టీ తరపునహృదయపూర్వక అభినంద నలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువులుగా ఉత్తమ సేవలుఅందించాలని ఆయనఆకాంక్షించారు.యువత కష్టాన్ని రాజకీయాలకు బలి చేయొద్దు.ఉద్యోగం సాధించిన వారి విజయాన్ని అవమానించొద్దు.పరీక్ష రాసి గెలిచిన వారి ప్రతిభను ప్రశ్నించొద్దు. మీరు విమర్శిస్తున్నది కొందరుఉపాధ్యాయులను కాదు.రేపటి ఆంధ్ర ప్రదేశ్‌ను నిర్మించబోయే యువతనుకష్టం చేసిన వారికిఫలితందక్కాలి,ఇదే టీడీపీ విధానం.ప్రతిభతో ఉద్యోగం సాధించిన వారిని గౌరవించాలి, ఇదే మా నినాదమని.డీఎస్సీ ఉపాధ్యాయుల వెంట తెలుగుదేశం పార్టీ ఉంటుందనీ,యువత విజయమే రాష్ట్ర విజయానికి పునాదనీ ఆయన తెలిపారు.

## సోలార్ భూసేకరణ సమస్యపై
# రైతులకు అండగా ఉంటాం

**- బీజేపీ నాయకులు యస్. విష్ణువర్ధన్ రెడ్డి**



**కదిరి రూరల్ ఆగస్టు 8 మనం న్యూస్:** నంబులపూలకుంట మండలంలో ప్రతిపాదిత సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ సమస్యలను ఎదుర్కొంటున్న రైతులు తమ సమస్యలను బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు యస్. విష్ణువర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు శనివారం కదిరిలో యస్. విష్ణువర్ధన్ రెడ్డి ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, సోలార్ ప్రాజెక్టు కోసం ప్రతిపాదిత 16 వేల ఎకరాల్లో భూసేకరణ వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు, తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలు, న్యాయపరమైన అంశాలను వివరించారు. మర్రికొమ్మదిన్నె గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులు తమ సమస్యలను ఆయనకు తెలియజేశారు. రైతులు వివరించిన సమస్యలను యస్. విష్ణువర్ధన్ రెడ్డి సానుకూలంగా విని, వారి ఇబ్బందులను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, వారి సమస్యలకు న్యాయబద్ధమైన పరిష్కారం లభించేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అవసరమైన సహాయ సహకారాలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని పేర్కొన్నారు.సోలార్ ప్రాజెక్టు విషయంలో రైతుల ఆందోళనలు, అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.రైతులు తమ సమస్యలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి తరఫున ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని రైతులకు ఆయన భరోసా ఇచ్చారు.రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని, రైతులకు అండగా నిలిచి, వారి సమస్య పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు రాజేశ్, తిమ్మా రెడ్డి, ఉత్తమ రెడ్డి, సుదర్శన్, బాబ్జాన్ తిరుమలనాయుడు, ఖాదర్ వలి, వెంకటేష్, నాగేష్ ,తదితర రైతులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. 13 మంది అరెస్ట్

**-రూ.20,080 నగదు, 5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**గోరంట్ల ఆగస్టు 8 మనం న్యూస్:** పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు గోరంట్ల పోలీసులు నిఘాను ముమ్మరం చేశారు. పేకాట స్థావరాలపై సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగుతున్న పోలీసులు శనివారం కొలిమిపల్లి గ్రామ శివారులో పేకాట స్థావరంపై మెరుపుదాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 13 మందిని పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.20,080 నగదు, ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు.. గోరంట్ల మండలం వానవోలు పంచాయతీ పరిధిలోని కొలిమిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. దీంతో సీఐ బోయ శేఖర్ సిబ్బందితో కలిసి శనివారం అక్కడికి చేరుకుని పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. పోలీసులను గమనించిన కొందరు అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించగా, అప్రమత్తమైన సిబ్బంది 13 మందిని పట్టుకున్నారు. వారి వద్ద తనిఖీలు నిర్వహించగా రూ.20,080 నగదు లభించడంతో పాటు పేకాటకు వినియోగించినట్లు భావిస్తున్న ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.మండల పరిధిలో పేకాట, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ బోయ శేఖర్ హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. పేకాట స్థావరాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ, చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.



# యాదవుల ఓటు.. ప్రాధాన్యత ఇచ్చే పార్టీకే!

**- జనాభా ప్రాతిపదికన రాజకీయ వాటా కల్పించాలి - యాదవ సంఘం ఆత్మీయ సమావేశం - యాదవుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడుతాం...రామకృష్ణ యాదవ్**




**రాయదుర్గం, ఆగస్టు 8 మనం న్యూస్ :** యాదవులను గుర్తించి రాజకీయ పదవులు, ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పించే రాజకీయ పార్టీలకే తమ మద్దతు ఉంటుందని అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ యాదవ్‌స్పష్టంచేశారు.యాదవ సమాజం సంఖ్యా పరంగా బలంగా ఉన్నప్పటికీ రాజకీయంగా ఆశించిన స్థాయిలో ప్రాతినిధ్యం లభించడం లేదని పేర్కొన్నారు.రాయదుర్గం పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నియోజకవర్గ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ అధ్యక్షుడు బంగి ఉమాశంకర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం జాతీయ కార్యదర్శి రాజశేఖర్ యాదవ్, జిల్లా గౌరవాధ్యక్షుడు నారాయణస్వామి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గోపాల్ యాదవ్, ఆవుల మనోహర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజు యాదవ్, పరమేశప్ప యాదవ్, కార్యదర్శి మేకల శ్రీనివాసులు యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అస్వర్థ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి జైపాల్ యాదవ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు రాధమ్మ, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.నూతనంగా జిల్లా అధ్య క్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ యాదవ్ తొలిసారి రాయదుర్గం రావడంతో సంఘ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ యాదవుల సమస్యల పరిష్కారానికి సంఘం అండగా ఉంటుందని తెలిపారు. విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో యాదవులుఅభివృద్ధిసాధించేందుకు సంఘటితంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యాదవ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి గొర్రెలు, మేకల పెంపకం, పశుపోషణకు రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన యాదవులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. రిజర్వేషన్ల ప్రాతిపదికన జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్, మేయర్, మున్సిపల్ చైర్మన్, మార్కెట్ యార్డు చైర్మన్ వంటి పదవుల్లో యాదవులకు అవకాశం కల్పించాలని ప్రధాన రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి యాదవ సంఘాన్ని బలోపేతం చేస్తామని, యాదవుల ఐక్యతను చాటిచెప్పేందుకు త్వరలో జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని రామకృష్ణ యాదవ్ ప్రకటించారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు తిమ్మరాజు, రామస్వామి , బంగి గోపి, ఏటూరి రాజు, ప్రసాద్, శ్రీలక్ష్మి, కేడిమి బాబు, మల్లికార్జున, నాగరాజు, మండలాల నాయకులు వెంకటేశులు, క్యాతన్న, వీరన్న , తిమ్మారెడ్డి, శ్రీపతి, రామాంజనేయులు, రామకృష్ణ , సొసైటీ నాగరాజు, మల్లికార్జున, సురేష్, ప్రశాంత్ యాదవ్, బంగి రమేష్, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.